తెలంగాణ
TELANGANA MUCHATLU
ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
సంపుటి : 2 | సంచిక : 286 | ఆదివారం | 16 - 03 - 2025 | పేజీలు : 8 | వెల : 5.00 | www.telanganamuchatlu.in

## 15 వేల కనీస మద్దతు ధర ఇవ్వండి

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**




పసుపు రైతులకు రూ.15వేల కనీస మద్దతు ధర ఇవ్వాలని ఎమ్మెల్సీ కవిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ శాసనమండలి వద్ద ఇవాళ బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు ప్లకార్డులతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. చాన్నాళ్లుగా పసుపు రైతులు ఎన్నో ఇబ్బందుల్ని ఎదుర్కొంటున్నారని, పసుపు రైతులకు కనీస మద్దతు ధర ఇవ్వాలన్న అంశంపై కేంద్రం కానీ, రాష్ట్ర ప్రభుత్వం కానీ ఎటువంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. తెలంగాణలోని పసుపు రైతులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు.



# కృష్ణాజలాలపై చర్చిద్దామా..

- పథకాలు అమలు అవుతున్నా తప్పుడు ప్రచారం
- తెలంగాణలో రైతుల ఆత్మహత్యకు అప్పులే కారణం
- రూ.1206 కోట్లు సన్న వడ్లకు బోనస్ అందించాం
- రాజకీయ భిక్ష పెట్టిన పాలమూరును మాత్రం పట్టించుకోలేదు

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**

తెలంగాణలో చాలా సమస్యలు కేవలం కేసీఆర్ ప్రభుత్వమే కారణమని అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. అధికారంలో ఉన్నప్పుడు వాళ్లతో కుమ్మకై వాటిని పరిష్కరించకుండా ఇప్పుడు వాటిని ఎత్తిచూపుతున్నారని మండిపడ్డారు. పథకాలు అమలు అవుతున్నా తప్పుడు ప్రచారం చేసి ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం జరుగుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ చేసిన ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసగించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్‌పై తీవ్ర విమర్శలు చేశారు. గతంలో గవర్నర్ ప్రసంగం లేకుండానే బడ్జెట్ సమావేశాలు జరిపారని మండిపడ్డారు. అప్పట్లో ఉన్న మహిళా గవర్నర్ అడుగడుగునా అవమానించారని గుర్తు చేశారు. ఇప్పుడు అలాంటి పరిస్థితి తెలంగాణలో లేదని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని రేవంత్ రెడ్డి తెలిపారు. వాటినే గవర్నర్ ప్రసంగంలో ప్రస్తావించామని వెల్లడించారు. అలాంటివి ప్రస్తావిస్తే కాంగ్రెస్ కార్యకర్త ప్రసంగం ఉందని విమర్శించడం ఏంటని ప్రశ్నించారు. తెలంగాణలో రైతుల ఆత్మహత్యకు అప్పులే కారణమని అందుకే రుణమాఫీ హామీ ఇచ్చామని తెలిపారు. వారిని రుణబాధల నుంచి విముక్తి చేసినట్టు వెల్లడించారు. వారికి ఇవ్వాల్సిన రైతు బంధును మార్చి 31 లోపు అందిర ఖాతాల్లో పడతాయని భరోసా ఇచ్చారు. స్టేచర్ అంటూ మాట్లాడే బీఆర్ఎస్‌ను ప్రజలు మార్చురీకి పంపించారని తాను అంటే ఏదో కేసీఆర్‌ను అన్నట్టు తప్పుడు ప్రచారం చేశారని రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే పదేళ్లుగా మంత్రులు చేసిన వాళ్లంతా ఫైర్ అయ్యారని అన్నారు. ఇలానే వ్యవహరిస్తే వచ్చే ఎన్నికల్లో గుండు సున్నా ఖాయమని అన్నారు. వరి వేస్తే ఉరే అని ముఖ్యమంత్రి హోదాలో కేసీఆర్ మాట్లాడారని గుర్తు చేశారు. కానీ తాము ధాన్యం కొనుగోలు చేసి రూ. 1206 కోట్లు సన్న వడ్లకు బోనస్ అందించామని తెలిపారు. కాళేశ్వరం లేకుండానే రైతులు 1 కోటి 56 లక్షలు మెట్రిక్ టన్నుల ధాన్యం పండించారని వివరించారు. రైతు కమిషన్ ఏర్పాటు చేసి రైతుల సమస్యలు పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నామని వెల్లడించారు. పోరాటాలు చేశామని చెప్పుకునే కేసీఆర్ ఆనాడు చంద్రబాబుకు మోకరిల్లి 299 టీఎంసీ లు చాలని సంతకం పెట్టి తెలంగాణకు శాశ్వత మరణ శాసనం రాసింది వాళ్లు కాదా? అని రేవంత్ ప్రశ్నించారు. తాము అధికారంలోకి రాగానే కేంద్రాన్ని కలిసి నీళ్ల కోసం కొట్లాడామన్నారు. వైస్ ఆశీర్వాదంతో కేంద్ర మంత్రి అయిన కేసీఆర్ పోతిరెడ్డిపాడు నీటిని తరలించుకుపోతుంటే చూస్తూ ఊరుకున్నది నిజం కాదా అని నిలదీశారు. తెలంగాణ జిల్లాలను వలస జిల్లాలుగా మార్చి రైతులను పొట్టన పెట్టుకుంది వీళ్లేనని ఆరోపించారు. ఆనాడు వీళ్లు సహకరించకపోతే పోతిరెడ్డి పాడు నుంచి నీళ్లు వెళ్లేవా అని ప్రశ్నించారు. కెసిఆర్ కాంట్రాక్టర్లు ఇచ్చిన కమిషన్ల కోసం కక్కుర్తి పడి జూరాలను రెండు టీఎంసీల నుంచి ఒక టీఎంసీకి తగ్గించి? నీళ్లను శ్రీశైలానికి పంపించడం వల్ల ప్రాజెక్టును పూర్తి చేసినా నీళ్లు ఇవ్వలేని పరిస్థితి దాపురించిందన్నారు రేవంత్. ఎస్ఎల్బీసీని నాలుగేళ్లల్లో పూర్తి చేయాల్సింది పదేళ్లైనా పూర్తి చేయకుండా నల్లగొండకు అన్యాయం చేసింది నిజం కాదా ప్రశ్నించారు. ఇవాళ జరిగిన ఎస్ఎల్బీసీ ప్రమాదానికి, ఎనిమిది మంది చావుకు కారణం వాళ్లు కాదా మండిపడ్డారు. కృష్ణా పరివాహక ప్రాంతంలో పదేళ్లలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులను ఎందుకు పూర్తిచేయలేదని కేసీఆర్‌ను రేవంత్ ప్రశ్నించారు. ఈ ప్రశ్నలకు సంధానం ఇవ్వాల్సి వస్తుందని ఇవాళ సభ నుంచి వెళ్లిపోయారని ఎద్దేవా చేశారు. 15 నెలల్లో సభకు కెసిఆర్ కేవలం రెండుసార్లే వచ్చారన్నారు. ప్రభుత్వ జీతభత్యాలు తీసుకుని ప్రజలను వారి కర్మకు వదిలేసిన నాయకుడు కెసిఆర్ అని మండిపడ్డారు. ఎస్ఎల్బీసీ, డిండి పూర్తి చేసి ఉంటే నల్లగొండ కష్టాలు తీరేది కదా అని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ఏ రోజు వస్తే ఆరోజు కృష్ణా జలాలపై చర్చ పెడదామని సవాల్ చేశారు రేవంత్ రెడ్డి. లెక్కలతో సహా నిరూపించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. తమది తప్పయితే బీఆర్ఎస్ నాయకులకు క్షమాపణ చెప్పడానికి.. మిగతా 3లో..



## ఇంత నీచంగా మాట్లాడే సీఎంను చూడలేదు

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**

గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై సమాధానం ఇస్తూ సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో చేసిన ప్రసంగంపై మాజీ మంత్రి హరీశ్ విమర్శలు గుప్పించారు. అటు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిపై విమర్శలు చేశారు. అసెంబ్లీ లాబీలో మాట్లాడిన ఆయన.. పోతిరెడ్డిపాడుపై తాము 40 రోజులు కొట్లాడామని చెప్పారు. కిరణ్ కుమార్‌రెడ్డి తనకు మంత్రి పదవి ఇస్తాడనే ఆశతో ఉత్తమ్ కుమార్‌రెడ్డి నోరు మూసుకున్నాడని అన్నారు. తెలంగాణ హక్కుల కోసం పదవులు వదులుకున్న చరిత్ర తమదని,ద్రోహ చరిత్ర ఉత్తమ్‌దని చెప్పారు. కృష్ణా జలాలకు సంబంధించి సెక్షన్ 3 తీసుకొచ్చింది కేసీఆర్ అని హరీశ్‌రావు అన్నారు. కృష్ణా జలాల కోసం పోరాడింది తామని, రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌ను వ్యతిరేకించింది తామేనని చెప్పారు. కృష్ణానది పరివాహక ప్రాంతాల్లో పంటలు ఎండడానికి కారణం కాంగ్రెస్ పార్టేనని ఆరోపించారు. వారి చేతగాని తనంవల్ల పంటలు ఎండిపోతున్నాయని అన్నారు. ఉత్తమ్ తప్పులు మాట్లాడి సభను తప్పు దోవ పట్టించారని ఆరోపించారు.గురించి నాడు కాంగ్రెస్ నేతలు మాట్లాడలేదని, పులిచింతల నిర్వాసితులకు తాము సహాయం చేశామని చెప్పారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన నాయకుడు కేసీఆర్‌పై సీఎం వ్యాఖ్యలను ఖండిస్తూ తాము ఆయన ప్రసంగాన్ని బాయ్‌కాట్ చేశామని తెలిపారు. కేసీఆర్ సభలో ప్రతిపక్ష నాయకుడని, ఆయనను అగౌరవపర్చడం సబబు కాదని సూచించారు. తమకు స్పీకర్ మైక్ ఇవ్వలేదని, సభలో ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాలని కోరామని అన్నారు.కానీ రేవంత్‌రెడ్డి విజ్ఞత, సంస్కారం లేకుండా మాట్లాడారని హరీశ్‌రావు అన్నారు. ఇంత నీచపు మాటలు మాట్లాడే సీఎంను తానెప్పుడూ చూడలేదని చెప్పారు. ఉత్తమ్ కుమార్ పచ్చి అబద్ధాలు మాట్లాడారని, కృష్ణా జలాలలో అన్యాయానికి కారణం కాంగ్రెస్ పార్టేనని ఆరోపించారు. విద్యాసాగర్ వెళ్లి తాత్కాలికంగా ఒప్పందం చేసుకున్నారని, అప్పుడు ప్రాజెక్టులు లేక 299 టీఎంసీలకు ఒక్క సంవత్సరానికి ఒప్పందం చేసుకున్నారని చెప్పారు. తెలంగాణ అధికారులు ఈ సంవత్సరం ఎందుకు ఒప్పుకున్నారని ప్రశ్నించారు. అప్పుడు పోతిరెడ్డిపాడు కోసం 40 రోజులు అసెంబ్లీని స్తంభింపజేసింది తామేనని మాజీ మంత్రి చెప్పారు. నాడు పదవుల కోసం ఉత్తమ్ పెదవులు మూసకున్నారని, తెలంగాణకు ద్రోహం చేసి ఉత్తమ్ మంత్రి అయ్యారని విమర్శించారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఆయన సతీమణి చంద్రబాబు వద్ద భోజనం చేసి కృష్ణ నీటిని అప్పగించారని ఆరోపించారు.

## ఆర్థిక మాంద్యం దిశగా ప్రపంచం...

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**

అమెరికాలో అసలేం జరుగుతోంది..? డొనాల్డ్ ట్రంప్ ప్రెసిడెంట్‌గా రెండోసారి పదివి చేపట్టిన తర్వాత ప్రపంచంలో పరిస్థితులన్నీ అల్లకల్లోలంగా మారాయి. ఇప్పుడు ఏకంగా అమెరికా ఆర్థిక వ్యవస్థే అతలాకుతలం అయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ట్రంప్ దెబ్బకు ఇది వరకు ఎన్నడూ లేని విధంగా తాజాగా అమెరికన్ స్టాక్ మార్కెట్ భారీ పతనాన్ని చవిచూసింది. ప్రస్తుత పరిణామాలు చూస్తుంటే, అమెరికాలో మళ్లీ మాంద్యం రాబోతోందా అనే డౌట్లు వస్తున్నాయి. అమెరికా స్టాక్ మార్కెట్ క్రాష్ అయ్యింది. ఇటీవల ఎప్పుడూ లేనంతగా భారీ పతనాన్ని చవి చూసింది. అధిక అమ్మకాల ఒత్తిడితో అమెరికన్ మార్కెట్ టెన్షన్ పెంచింది. నాస్‌డాక్, ఎస్ అండ్ పీ దారుణంగా పడిపోగా? ఏకంగా నాలుగు ట్రిలియన్ డాలర్లు? అంటే, రూ.349 లక్షల కోట్ల ■ మిగతా 2లో..

## తెలంగాణలో డీ లిమిటేషన్ సెగలు

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**

డీలిమిటేషన్‌పై దక్షిణాది జంగ్ సైరన్ మోగిస్తున్న వేళ.. తెలంగాణకు కూడా ఈ సెగలు తాకాయి. డీలిమిటేషన్ పై అఖిల పక్షం నిర్వహిస్తామని అధికార కాంగ్రెస్ అంటుంది. 22న స్టాలిన్ భేటీ కంటే ముందే తెలంగాణలో అఖిలపక్ష భేటీ ఉంటుందన్నారు సీఎం రేవంత్. కానీ.. మీటింగ్ ఎప్పుడు ఉంటుందో ప్రకటించలేదు. అయితే.. కాంగ్రెస్ నిర్వహించే అఖిలపక్ష భేటీకి తాము దూరంగా ఉంటామన్నాయి బీఆర్ఎస్, బీజేపీ. అంతేకాదు సర్కార్‌పైనే రివర్స్ ఎటాక్ చేస్తున్నాయి. తమిళ రాజకీయ ట్రాప్‌లో పడ్డారని విమర్శలు గుప్పిస్తున్నాయి.డీలిమిటేషన్ అనేది అసలు చర్చించే అంశమే కాదు.. అఖిల పక్షం పేరుతో అనవసర రాద్ధాంతం ఎందుకని ప్రశ్నిస్తోంది కమలం పార్టీ. 2026 తర్వాత పార్లమెంటులో మూడింట రెండొంతుల మెజారిటీతో రాజ్యాంగ సవరణ జరిగిన తర్వాత.. అన్ని పార్టీల ఏకాభిప్రాయంతోనే నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుందని బీజేపీ చెప్తుంది. కేంద్రంపై

## కేసీఆర్ వర్క్ ఫ్రమ్ హెూమా చేసిండు..?

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**



మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై తెలంగాణ శాసన మండలిలో సీఎం రేవంత్ రెడ్డి సెటైర్లు వేశారు. కేసీఆర్ వర్క్ ఫ్రమ్ హెూమ్ చేస్తున్నారా? లేక వర్క్ ఫ్రమ్ ఫామ్‌హౌసా? అంటూ ఎద్దేవా చేశారు. 15నెలలుగా అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాకుండా జీతభత్యాలు పొందుతున్నారని రేవంత్ రెడ్డి ఆగ్రహించారు. ఎమ్మెల్యేగా కేసీఆర్ ఇప్పటివరకూ రూ.57 లక్షల జీతం తీసుకుని కేవలం రెండు సార్లు మాత్రమే అసెంబ్లీకి వచ్చారని మండిపడ్డారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.."కేసీఆర్ ఆరోగ్యంగా ఉండాలని, అసెంబ్లీకి రావాలని కోరుతున్నా. నిద్రపోయే వారిని లేపొచ్చు కానీ.. నటించే వారిని లేపలేం. సభకు వచ్చి కేసీఆర్ విలువైన సూచనలు ఇవ్వాలి. ఆయన సభకు రాకుండానే లక్షల రూపాయలు జీతంగా తీసుకుంటున్నారు. అసెంబ్లీకి కేసీఆర్ రారు.. ఆయన తన నియోజకవర్గంలోనూ క్షేత్రస్థాయిలో పర్యటించరు. రైతుల ఆత్మహత్యలకు వారి అప్పులే ప్రధాన కారణం. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేశాం. ఆరు నెలల్లోనే రూ.25 వేల కోట్ల రుణమాఫీ కింద చెల్లించాం. అన్నదాతలకు క్వింటాల్ వరికి రూ.500 బోనస్ ఇస్తున్నాం. కాళేశ్వరం నుంచి చుక్క నీరు రాకుండానే 1.57 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి సాంధించాం. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టింది కాళేశ్వరం కాదు.. కూలేశ్వరం అని ప్రజలే అంటున్నారు. కాంగ్రెస్ కట్టిన ప్రాజెక్టులే రైతులకు నీరిస్తున్నాయి.ఎన్నికల కోడ్ సాకుతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు ఇవ్వలేదు. మేం అధికారంలోకి వచ్చాక రైతు బంధు చెల్లించాం. భూమి లేని రైతు కూలీలకు ఆత్మీయ భరోసా ఇచ్చాం. రైతు కూలీలకు ఏటా రూ.12 వేలు ఇచ్చే పథకం తెచ్చాం. కాళేశ్వరం నుంచి చుక్కనీరు లేకుండా రికార్డు స్థాయి పంటలు పండాయి. వరి వేసుకుంటే ఉరి వేసుకున్నట్లే అని గతంలో కేసీఆర్ అన్నారు. కానీ మేం మొత్తం ధాన్యం కొనుగోలు చేశాం. అలాగే మహిళా సాధికారతకు ఎన్నో పథకాలు చేపట్టాం. మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాం. గృహ జ్యోతి కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. దాని కోసం రూ.1,775 కోట్లు ఖర్చు చేస్తున్నాం. గతంలో కేసీఆర్ ఒక్క మహిళకైనా మంత్రి పదవి ఇచ్చారా?. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే మా లక్ష్యం. మహిళా సంఘాలకు వెయ్యి ఆర్టీసీ అద్దె బస్సులు ఇచ్చాం. వారికి వెయ్యి మెగావాట్ల సౌర విద్యుత్ ప్లాంట్లు అందిస్తామన్నారు.



## బీజేపీకి ఎవరితోనూ రహస్య ఎజెండాలు, సమావేశాలు ఉండవు

**కరీంనగర్, తెలంగాణ ముచ్చట్లు :**

బీజేపీ నేత రాజాసింగ్ కామెంట్స్‌పై కేంద్రమంత్రి బండి సంజయ్ స్పందించారు. బీజేపీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు పార్టీల మధ్య రహస్య సమావేశాలు జరిగి ఉండవచ్చని చెప్పారు. రాజాసింగ్ చేసిన కామెంట్లను తాను చూడలేదని బండి సంజయ్ అన్నారు. కరీంనగర్‌లో బండి సంజయ్ పర్యటించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడారు. బీజేపీకి ఎవరితోనూ రహస్య ఎజెండాలు, సమావేశాలు ఉండవని బండి సంజయ్ స్పష్టం చేశారు. ఆరు గ్యారంటీలు.. బీజేపీని అడిగే ఇచ్చారా అని ప్రశ్నించారు. పంటలు ఎండుతుంటే కాంగ్రెస్‌కు పట్టదా అని నిలదీశారు. బీఆర్ఎస్‌ను జాకీ పెట్టి లేపినా ఇక లేవదని విమర్శించారు. డిలీమిటేషన్‌పై ఎలాంటి నిర్ణయం జరగలేదని అన్నారు.

# జర్నలిస్టు పేరుతో చేసే ఆరాచకాలు అడ్డుకుంటాం..



**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**

తెలంగాణలో ఇష్టం వచ్చినట్టు మాట్లాడే వ్యక్తులు జర్నలిస్టులు ఎలా అవుతారని ప్రశ్నించారు రేవంత్ రెడ్డి. ప్రభుత్వం గుర్తించిన పత్రికలు, మీడియా సంస్థలు, అక్కడ పని చేసే ప్రతినిధులు జర్నలిస్టులా లేకా కుటుంబాలపై ఇష్టం వచ్చినట్టు మాట్లాడే వాళ్లు జర్నలిస్టులా అని ప్రశ్నించారు. వాళ్ల కామెంట్స్ చూస్తుంటే రక్తం మరిగిపోతుందని అన్నారు. ప్రజాజీవితంలో ఉన్నాం కాబట్టి ఊరుకొని ఉంటున్నామని అన్నారు. లేకుంటే పరిస్థితి ఇంకోలా ఉంటుందని వార్నింగ్ ఇచ్చారు. గతంలో ఛానల్స్ ఏదో సెటైరిక్ స్టోరీలు వేస్తే వాటిని ఆ ఛానల్స్‌ను కేసీఆర్ ఏడాది పాటు బ్యాన్ చేశారని గుర్తు చేశారు. అలాంటిది తాము ఎవర్నీ ఏమి అనడం లేదని తెలిపారు. కానీ జర్నలిజం ముసుగులో కొందరు వ్యక్తిగత ఆరోపణలు చేస్తున్నారని వాటిని చూస్తుంటే రక్తం మరిగిపోతుందని అన్నారు. అసలు జర్నలిస్టులు అంటే ఎవరని... వారిని అలా గుర్తింపు ఇచ్చింది ఎవరని ప్రశ్నించారు. జర్నలిస్టు ముసుగులో చేసే కామెంట్స్‌పై అందరూ స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. దీనికి కొన్ని రెగ్యులరేషన్స్ తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ఇదో విష సంస్కృతిలా మారిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇష్టం వచ్చినట్టు కామెంట్స్ చేస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతుంటే చాలా బాధ కలుగుతుందన్నారు రేవంత్. అందుకే దీనిపై అందరూ బాధ్యతగా స్పందించాలని సూచించారు. అవసరమైతే చట్టం తీసుకొచ్చే అంశాన్ని పరిశీలించాలన్నారు. జర్నలిస్టు సంఘాలతో మాట్లాడాలని సూచించారు. జర్నలిజం ముసుగులో కొందరు చేసే వ్యక్తిగత కామెంట్స్‌ను చూస్తుంటే తనతోపాటు చాలా మంది బాధపడుతున్నారని అన్నారు రేవంత్. ఇదే విషయం ప్రజలకు పార్టీ కార్యర్తలకు తెలిస్తే బట్టలూడదీ రోడ్డుపైకి తీసుకొచ్చి కొడతారని హెచ్చరించారు. నీచమైన భాషతో వాళ్లు చేసే కామెంట్స్‌లో తన పేరు తీసేసి వాళ్లను ప్రోత్సహించే వాళ్ల పేర్లు పెట్టుకొని చూడలని సూచించారు. ఆ బాధ ఏంటో అప్పుడు తెలుస్తుందన్నారు. ప్రజాజీవితంలో ఉన్నాం కాబట్టి చూసీచూడనట్టు వెళ్లిపోతున్నామని ఇకపై ఉపేక్షిస్తే ఇది మరింత పెచ్చురిల్లితుందని ఆందోళన వ్యక్తం చేశారుజర్నలిస్టులపై అసెంబ్లీలో రేవంత్ చేసిన కామెంట్స్ ఆయన మాటల్లోనే......

"పెయిడ్ ఆర్టిస్టులను తెచ్చి వాటిని రికార్డు చేసి సోషల్ మీడియా పెడితే వాళ్లపై పోలీసులు కేసులు పెడితే మీకు దుఃఖం వస్తుంది. సోషల్ మీడియాలో పెట్టిన ఆ భాషను ఒక్కసారి చూడండి అధ్యక్ష. 2014లో కొత్తగా ఎమ్మెల్యేలు ప్రమాణ స్వీకారం చేసినప్పుడు ఛానల్స్‌లో ఏదో వెటకారంతో ఏదో వేస్తే ఏడాది బ్యాన్ చేశారు. చాలా మందిని జైల్లో పెట్టారు. ఇవాళ జైలుకు వెళ్లిన అమ్మాయి కూడా అప్పట్లో జైలుకు పోయి వచ్చారు. ఎవరు జర్నలిస్టులు అని నేను ఈ వేదికపై నుంచి అడగదలచుకున్నాను. ఐఅండ్‌పీఆర్ లేదా డీఐబీపీ ఆమోదించిన పత్రికలు ప్రసార సాధనాలు, వాళ్లు ఇచ్చే ఐడీ కార్డులు ఉన్న వాళ్లు జర్నలిస్టులా? ఎవడు పడితే వాడు ఏదో ట్యూబ్ పెట్టుకొని ఇష్టారాజ్యంగా అధ్యక్షా... ప్రజా జీవితంలో ఉన్నాం కాబట్టి ఓపిక పడతున్నాం అధ్యక్షా... రక్తం మరుగుతుంది. ఏందా భాష అధ్యక్షా? నిజంగా మీరు మనుషులా అని అడగదలుచుకున్నాం. మీకు భార్య బిడ్డలు లేరా? తల్లిదండ్రులు లేరా, మీ అమ్మనో చెల్లినో ఇలా అంటే వింటారా అని నేను అడుగుతున్నాను ఈ అరెస్టును ఖండించినవాడిని. నా భార్యను బిడ్డను తిడుతుంటే నాకు నొప్పి అవుతుంది కానీ ఓ ఆడపిల్లను అవమానిస్తుంటే నీకు నొప్పిలేదా? మీరుఏ సంస్కృతిలో ఉన్నారని అడుగుతున్నాను. తోలు తీస్తాను ఒక్కొక్కడ్ని ముఖ్యమంత్రిగా చెబుతున్నాను. బట్టలు విప్పి రోడ్డు మీద తిప్పిస్తా. ప్రజాజీవితంలో ఉన్న మమ్మల్ని విమర్శించండి. విశ్లేషించండి. మా గురించి మాట్లాడండి. ఇంట్లో ఉన్న ఆడబిడ్డల గురించి మాట్లాడే సంస్కృతి ఎక్కడి నుంచి వచ్చింది. తెలంగాణ సమాజం ఇదేనా. ఈ చైతన్య ప్రాంతంలో ఎదురించి నిలబడిన వాడే మొనగాడు. ఆధిపత్యంపై కొట్లాడిన గడ్డ ఇది. ఈ సంస్కృతిని సర్వనాశనం చేసి విష సంస్కృతిని నోటికి వచ్చిన మాట్లాడించి వాటిని పోస్టు చేయించి ఇదేం పైశాచిక ఆనందం. వాళ్లు తిట్టిన తిట్లకు నా పేరు తీసి మీరు పెట్టండి. మీకు అన్నం తిన బుద్ధి అవుతుందేమో చూస్తాను. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అయితే బలహీనమైపోయినట్టా అధ్యక్ష. అట్లా అనుకుంటున్నారా. ఓపిక పట్టిన. ఇంకా ఎంతమంది ఉన్నారో తెలియదు. నాకు చికాకు వచ్చిందని తెల్వదు. లక్షల మంది రోడ్లపైకి వచ్చి బట్టలిప్పదీసి కొడతారు. నేను వద్దంటున్నా కాబట్టి చట్టంపై గౌరవం ఉంది కాబట్టి ఏమనకుండా ఊరుకుంటున్నాం. చంద్రశేఖర్‌రావు మీ పిల్లలకు చెప్పుఇది మంచిది కాదు. మానసికంగా కుంగదీసి దెబ్బ తీయొచ్చని అనుకుంటున్నారేమో. అలా కుదరుదు. హద్దుదాటితే, మాట జారితే ఫలితం ఎలా ఉంటుందో మీరు అనుభవిస్తారు. పదవి ఎంతకాలం ఉందనేది కాదు. ఎట్ల ఉన్నామో అన్నదే నేను లెక్కగడతా. ఆత్మగౌరవం చంపుకొని లాలూచి పడి రాజకీయం నేను చేయను అధ్యక్ష. ఉన్నతం కాలం నిటారుగా ఉంటా, ఏది పడితే అది మాట్లాడితే ఊరుకోను. అవసరం అయితే చట్టాన్ని సవరించే పని చేస్తాం. ఆడపిల్లలు ఆ రకమైన భాషను వాడి సోషల్ మీడియాలో పోస్టు చేస్తే ఇది మంచిదా అధ్యక్ష. తెలంగాణ ఇలాంటి సంప్రదాయం ఉందా అధ్యక్ష. తెలంగాణ ఉద్యం పీక్‌లో ఉన్నప్పుడు కూడా ఇలాంటి భాషా ప్రయోగం జరగలేదు. వీటిని క్షమించే సమస్య లేదు. చంద్రశేఖర్ రావు వినండి మీ పిల్లలకు చెప్పండి. ఇలాంటి సంస్కృతిని భవిష్యత్ తరాలకు ఇవ్వదలుచుకోలేదు. ఇక్కడనే ఉప్పుపాతరేయదలుచుకున్నాను. ఎవర్నీ వదలను. ప్రజాస్వామ్యయుతంగా విమర్శించండి. సరిద్దికోవడానికి సిద్ధంగా ఉన్నాం. గౌరవిస్తాం. దీనిపై చర్చ జరగాలి. జర్నలిస్టు సంఘాలు కూడా ముందుకు రావాలి. జర్నలిస్టు అనే పదానికి అర్థమేంటో ఇవ్వండి.. ఆలిస్టు కూడా ఇవ్వండి. ఆ లిస్టులో ఉన్న వాళ్లు ఇలాంటి తప్పులు చేస్తే ఏం శిక్ష వేస్తారో మీరు నిర్ణయించండి. ఆ లిస్టులో లేనోళ్లు జర్నలిస్టు కాదు. వాళ్లను క్రిమినల్ గానే చూస్తాం. ఆ క్రిమినల్స్‌ను ఎట్లా జవాలు చెప్పాలో అట్లానే చెబుతాం. ముసుగేసుకొని వస్తే ముసుగు ఊడబీకి బట్టలూడదీసి కొడతాం. తమాషా చేయొద్దు. అన్ని చట్టపరిధిలోనే చేస్తాం. చట్టాని ఎక్కడా దాటబోం. ప్రతి దానికి ఒక శిక్ష, విధానం ఉంది.విశృంఖలత్వాన్ని ఆపాలి. తెలంగాణ సమాజానికి చీడపురుగులా మారుతుంది. దాని నియంత్రణకు చట్టం చేద్దాం."

# కేసీఆర్ వందేళ్లు ఆరోగ్యంగా ఉండాలి

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు :**

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఈ మధ్య స్టేచర్‌పై చేసిన కామెంట్స్ ఎంత సంచలనం కలిగించాయో చూశాం. ఇప్పుడు అదే అంశంపై సభలో ముఖ్యమంత్రి ప్రస్తావించారు. తాను చెప్పిన విషయాన్ని తప్పుగా వక్రీకరించి ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ నిండు నూరేళ్లు ఆరోగ్యంతో ప్రతిపక్షంలో ఉండాలని ఆకాంక్షించారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పే తీర్మానంపై మాట్లాడిన రేవంత్ రెడ్డి చాలా అంశాలపై స్పందించారు. ముఖ్యంగా బీఆర్ఎస్ నేతల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తమను ఓడించిన ప్రజలే తప్పు చేశారని బీఆరెస్ నేతలు అంటున్నారని రేవంత్‌రెడ్డి విమర్శించారు. ప్రజలను తప్పు పట్టడం ఏంటని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నేతలకు వాళ్ల స్టేచర్‌పైన ఉన్న ఆలోచన తెలంగాణ ఫ్యూచర్ పైన లేదా అని నిలదీశారు.ప్రజలు ఇచ్చిన తీర్పుతో బీఆరెస్ మార్చురీలో ఉందని తాను మాట్లాడినట్టు వివరణ ఇచ్చారు. దాన్ని కేసీఆర్‌ను అన్నట్టు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి మాటలు కేసీఆర్‌ను అనేంత కుంచిత బుద్ధి తనకు లేదన్నారు. కేసీఆర్ 100 సంవత్సరాలు ఆరోగ్యంతో బతకాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. కేసీఆర్ ప్రతిపక్షంలో అక్కడ అలాగే ఉండాలి.. మేం అధికారపక్షంలో ఇక్కడ ఇలాగే ఉంటామని అభిప్రాయపడ్డారు. కేసీఆర్ సభలో ఉండి వారి అనుభవంతో సూచనలు ఇస్తే వాటిని తీసుకోవడానికి తమకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు రేవంత్. నోటిఫికేషన్లు ఇచ్చామని చెప్పుకుంటున్నవాళ్ళు పదేళ్లలో ఎందుకు ఉద్యోగాలను భర్తీ చేయలేదని ప్రశ్నించారు. దేశ చరిత్రలోనే 57,924 ఉద్యోగాలు ఇచ్చిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిది అని చెప్పుకొచ్చారు. వాళ్ల హయాంలో 22.9 శాతం ఉన్న నిరుద్యోగ సమస్యను ? 18.1 శాతానికి తగ్గించిన చరిత్ర తమదని తెలిపారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా అన్ని యూనివర్శిటీ వీసీల నియామకం సామాజిక వర్గాల వారిగా ప్రాధాన్యత ఇచ్చి పూర్తి చేశామన్నారు. వీసీ లిస్టు తీద్దాం.. మేం సామాజిక న్యాయం చేసింది నిజమో కాదో చూద్దామన్నారు. విలాసవంతమైన జీవితాలకు భంగం కలిగించానని వాళ్లకు కోపం ఉండొచ్చన్నారు రేవంత్. కానీ కుల దురహంకారం ప్రదర్శించడం న్యాయమా? అని ప్రశ్నించారు. గవర్నర్, స్పీకర్‌లను గౌరవించరు? ఏకవచనంతో సంభోదిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వాటిని సమర్థించుకుంటూ ధర్నాలు చేస్తున్నారని ఇదెక్కడి న్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. కమిషన్లు ఇచ్చే కాంట్రాక్టర్లు.. దావత్‌లు ఇచ్చే దోస్తులేనా బీఆరెస్‌కు కావాల్సింది అని నిలదీశారు. తెలంగాణ ప్రజల సంక్షేమం, అభివృద్ధి బీఆరెస్‌కు పట్టదా అని ఆందోళన వ్యక్తం చేశారు. రైతు సమస్యలపై కేసీఆర్‌తో ఎపుడైనా చర్చకు సిద్ధమని స్పష్టం చేశారు రేవంత్ రెడ్డి. తెలంగాణలో మహిళలు ఇంటిబిడ్డగా తనను చూసుకుంటున్నారని అన్నారు. ఆడబిడ్డలకు స్వేచ్ఛ కల్పించాలని ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామని తెలిపారు. "రూ. 500లకే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నాం.. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం.. 5000 స్కూల్స్‌ను బీఆరెస్ మూసివేసింది. స్కూల్ యూనిఫాంలు కుట్టే బాధ్యత మహిళా సంఘాకు ఇచ్చాం. 1000 ఆర్టీసీ బస్సులను మహిళా సంఘాలకు ఇచ్చాం. 1000 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసే బాధ్యత మహిళా సంఘాలకు ఇచ్చాము." అనితెలిపారు. బతుకమ్మ చీరల పేరుతో దోపిడీ చేశారని వాటిని రద్దు చేశామని రేవంత్ రెడ్డి తెలిపారు. మహిళా సంఘాల సభ్యులకు ఏడాదికి రెండు చీరలు ఇస్తున్నామని వెల్లడించారు. కోటి 30 లక్షల చీరలు నేతన్నలకు ఆర్డర్ ఇచ్చామని వివరించారు. ఒక భావోద్వేగంతో తెలంగాణను అభివృద్ధి చేయాలని ప్రయత్నిస్తున్నామని పేర్కొన్నారు.

# ఆర్థిక మాంద్యం దిశగా ప్రపంచం...

మొదటిపేజీ తరువాయి

మేరకు తుడిచిపెట్టుకుపోయింది. ఫ్రాన్స్, యూకే వంటి కొన్ని దేశాల జీడీపి కంటే ఇది ఎక్కువ మొత్తం. ఈ పరిణామంతో అగ్రరాజ్యంలో ఆర్థికమాంద్యం నెలకొందనే వాదనలు మళ్లీ ఊపందుకున్నాయి. అయితే, దీనింతటికీ కారణం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తోన్న వాణిజ్య విధానాలే అని అభిప్రాయం ఉంది. మెక్సికో, కెనడా, చైనాలపై భారీగా సుంకాలు విధించడం వంటి చర్యలు స్టాక్ మార్కెట్ కుప్పకూలిపోవడానికి దారి తీశాయని అంటున్నారు. భారత్ సహా వివిధ దేశాలపై ట్రంప్ టారిఫ్ యుద్ధం తర్వాత ప్రపంచంలోని అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలో ట్రేడ్ వార్ మొదలవ్వగా? ఆర్థిక మాంద్యం ఏర్పడిందనే ఆందోళనలు ఇన్వెస్టర్లను భయాందోళనలకు గురి చేస్తున్నాయి. ఫలితంగా భారీగా అమ్మకాలు కొనసాగాయి. ప్రధానంగా టెక్నాలజీ సెగ్మెంట్‌కు చెందిన షేర్లను ఇన్వెస్టర్లు అమ్ముకున్నారు. 2022 తర్వాత ఈ సెగ్మెంట్‌లో అతిపెద్ద ఇంట్రాడే నష్టాలు రికార్డు ఇదే. ఈక్విటీలు మాత్రమే కాకుండా? కార్పొరేట్ బాండ్స్, క్రిప్టోకరెన్సీ సహా ఇతర రంగాల్లో కూడా భారీ అమ్మకాల రోజంతా కొనసాగాయి.ఇక, భారత్ సహా కెనడా, మెక్సికో, చైనా వంటి అనేక దేశాలపై డొనాల్డ్ ట్రంప్ కొత్తగా టారిఫ్‌ను ప్రకటించడం మార్కెట్‌లో అనిశ్చితికి దారి తీసినట్టయింది. ఎస్ అండ్ పీ 2.7, నాస్‌డాక్ నాలుగు శాతం మేర క్షీణించింది. గత ఏడాది డిసెంబర్‌లో గరిష్ట స్థాయిలో అమెరికా షేర్ మార్కెట్ పతనం కాగా.. ఈ నాలుగు నెలల్లో దాన్ని మించిన స్థాయిలో పడిపోవడం చర్చనీయాంశమైంది. డౌ జోన్స్ ఇండస్ట్రియల్ యావరేజ్ 890 పాయింట్లు పతనమైంది 41,911.71 వద్ద దాని ట్రేడింగ్ ముగిసింది. ఎస్ అండ్ పీ 155.64 పాయింట్లను నష్టపోయి.. 5,614.56 వద్ద ముగిసింది. ఈ ఏడాదిలో ఇదే అతిపెద్ద పతనం. ఈ క్రమంలో? నాస్‌డాక్ 727.90 పాయింట్ల మేర నష్టపోయింది. 17,468.32 వద్ద ట్రేడింగ్ ముగిసింది. ఇక, ఎలాన్ మస్క్‌కు చెందిన టెస్లా షేర్లు కూడా 15 శాతానికి పైగా పడిపోయాయి. డిసెంబర్ 17 నుండి ఈ సంస్థ షేర్ వాల్యూ 50 శాతం ఆవిరయ్యింది. 2020 సెప్టెంబర్ తర్వాత అతిపెద్ద ఇంట్రాడే పతనం ఇదే. దీనితో, ఆర్థిక మాంద్యం భయంతో అమెరికా ట్రెజరీ దిగుమతులు భారీగా పడిపోయాయి. టాప్ టెక్ కంపెనీలైన మైక్రోసాఫ్ట్, ఎన్విడియా, టెస్లా, మెటా, ఆల్ఫాబెట్ తీవ్రమైన అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కోగా వాటి షేర్ల ధరలు 4% నుండి 11% మధ్య పడిపోయాయి. మైక్రోసాఫ్ట్, అమెజాన్ షేర్లు కూడా కుదేలయ్యాయి.అమెరికా మార్కెట్ల పతనం ప్రపంచ వ్యాప్తంగా ప్రభావం చూపించింది. ట్రంప్ ఇటీవల ఇచ్చిన ఇంటర్వ్యూలో చేసిన వ్యాఖ్యల తర్వాత పెట్టుబడిదారుల విశ్వాసం తగ్గింది. దీనితో అమెరికా ప్రభుత్వ బాండ్లకు డిమాండ్ తగ్గింది. సాధారణంగా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేటు అంచనాలతో పాటు కదిలే 2 సంవత్సరాల నోట్ దిగుబడి 10.4 బేసిస్ పాయింట్లు తగ్గి 3.898 శాతానికి చేరుకుంది.

# పిల్లలను చంపి... ఆపై ఆత్మహత్య

**కాకినాడ,తెలంగాణముచ్చట్లు :**

చదువుల్లో వెనకబడ్డారని ఇద్దరు పిల్లలను చంపేసి.. ఆపై తండ్రి ఆత్మహత్య చేసుకున్న ఈ దారుణ ఘటన కాకినాడ జిల్లా సర్పవరం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.. పిల్లల కాళ్లు చేతులు తాళ్లతో కట్టి నీళ్ళల్లో ముంచి తండ్రి చంద్ర కిషోర్ చంపిన తీరు అందరినీ.. భయభ్రాంతులకు గురిచేసింది.. ఇద్దరు పిల్లలను చంపి తర్వాత తాను ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.. పోటీ ప్రపంచంలో పిల్లలకు భవిష్యత్తు లేదని, అందుకే వారిని చంపి తాను ఆత్మహత్య చేసుకున్నట్లు చంద్రకిషోర్ సూసైడ్ నోట్ లో రాశాడు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడేనికి చెందిన వానపల్లి చంద్రకిశోర్ కాకినాడ జిల్లా వాకలపూడిలోని ాబౌఉఅ ఆఫీస్‌లో అసిస్టెంట్ అకౌంటెంట్‌గా పనిచేస్తున్నాడు.. అయితే.. పిల్లలు చదువులో వెనుకబడి ఉండటంతో తీవ్ర మనస్థాపానికి గురయ్యాడు.. హోలీ పండుగ సందర్భంగా భార్య తనూజను, ఇద్ద రు కుమారులు జోషిల్, నిఖిల్‌ను తీసుకుని చంద్రకిశోర్ తన ఆఫీస్‌కి వెళ్లాడు.. అనంతరం పిల్లలకు యూనిఫాం కొలతలు తీయించడానికి టైలర్ వద్దకు తీసుకెళ్తున్నానని చెప్పి, భార్యను ఆఫీస్‌లోనే ఉండమని నమ్మించి.. ఇద్దరు పిల్లలను తీసుకోని చంద్రకిశోర్ ఇంటికి వెళ్లాడు.ఇద్దరు పిల్లలను ఇంటికి తీసుకెళ్లిన తర్వాత.. చంద్రకిషోర్ పిల్లల కాళ్లు, చేతులు కట్టేసి నిండా నీళ్లు ఉన్న బకెట్లలో తలలు ముంచి హత్య చేశాడు.. ఆపై తాను ఉరి వేసుకుని సూసైడ్ చేసుకున్నాడు. ఎంతసేపటికీ భర్త రాకపోవడంతో తోటి ఉద్యోగులతో కలిసి తనూజ ఇంటికి వెళ్లింది.. కిటికీ నుంచి చూడగా భర్త, పిల్లలు విగతజీవులుగా కనిపించడంతో కన్నీరు మున్నీరుగా విలపించింది.. ఇద్దరు పిల్లలను హత్య చేసి చంద్రకి షోర్ ఆత్మహత్య చేసుకోవడంతో కుటుంబసభ్యులు కన్నీరుము న్నీరుగా విలపిస్తున్నారు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు.. ఘటనా స్థలంలో చంద్ర కిషోర్ సూసైడ్ నోట్ లభ్యమైంది.. ప్రస్తుత పోటీ ప్రపంచంలో తన పిల్లలు పోటీ పడలేక పోతున్నారని, చదవలేక పోతున్నారని, వారికి భవిష్యత్తు లేదని, అందుకే ఇద్దరు పిల్లలను చంపి తాను కూడా చనిపోతున్నానని చంద్రకిశోర్ సూసైడ్ నోట్‌లో రాశాడు.

# పల్లాపై భట్టి హాట్ కామెంట్స్

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు :**

రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీని ప్రజలు తిరస్కరించిన వారికి ఇంకా కనువిప్పు కలుగలేదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం తెలంగాణ అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ సందర్భంగా పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, గవర్నర్ ప్రసంగానికి దశ, దిశ లేదని వ్యాఖ్యానించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. అధికారంలోకి వచ్చి 15 నెలలు గడిచినా, రుణమాఫీ పూర్తిగా అమలు కాలేదని, ఇచ్చిన హామీల్లో కేవలం 10 శాతం మాత్రమే అమలు చేస్తున్నారని వారు మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అహంకారపూరితంగా వ్యవహరిస్తోందని, జర్నలిస్టులపై కేసులు పెట్టిందని సభ దృష్టికి తీసుకున్నారు. అదే విధంగా, తెలంగాణ అస్తిత్వంపై దాడి జరుగుతోందని, పేర్లు మార్చడం కాదు, ప్రజల జీవితాలను మార్చాలని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తీవ్ర ప్రతిస్పందన చేశారు. టీపీసీసీ అధ్యక్షుడిగా ఉన్న రేవంత్ రెడ్డి, అధినేత రాహుల్ గాంధీ ఇచ్చిన మాట మేరకు రాష్ట్రవ్యాప్తంగా రూ.2 లక్షల కోట్ల రుణమాఫీ చేశామని తెలిపారు. జనగామ నియోజకవర్గంలో రూ.263 కోట్లు, గజ్వేల్ నియోజకవర్గంలో రూ.237 కోట్లు, సిద్దిపేట నియోజకవర్గంలో రూ.177.91 కోట్లు, సిరిసిల్లలో రూ.175 కోట్లు, నిర్మల్ నియోజకవర్గంలో రూ.202 కోట్ల రుణమాఫీ జరిగిందని వివరించారు. విద్యా శాఖలో 11 వేల ఉద్యోగాలు ఇచ్చామని, సుమారు 36 వేల మంది ఉపాధ్యాయులను బదిలీ చేశామని తెలిపారు. రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలకు 12 మంది వీసీలను నియమించామని, వందేళ్ల చరిత్ర ఉన్న ఉస్మానియా విశ్వవిద్యాలయానికి తొలిసారిగా దళిత వీసీని నియమించామని ప్రకటించారు. ఇప్పటికైనా పల్లా రాజేశ్వర్ రెడ్డి వాస్తవాలు మాట్లాడాలని, సభను తప్పుదారి పట్టించేలా ప్రభుత్వంపై నిరాధార ఆరోపణలు చేయొద్దని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కౌంటర్ ఇచ్చారు. ఎవరికి రుణమాఫీ అయిందో, ఆయా గ్రామ పంచాయతీల వద్ద జాబితాను ప్రదర్శించామని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన కేవలం 3



నెలల్లోనే రూ.2 లక్షల కోట్ల రుణమాఫీ చేసి చూపించామని ప్రకటించారు. తాము అమలు చేస్తున్న ప్రతి పథకానికి సంబంధించి లెక్కలతో సహా చెప్పేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. ముఖ్యంగా గజ్వేల్, సిరిసిల్ల, సిద్దిపేట్‌లకు బీఆర్ఎస్ కంటే ఎక్కువ మేలు చేశామని ఉపముఖ్యమంత్రి తెలిపారు. గృహజ్యోతి పథకం కింద రూ.కోట్లు చెల్లిస్తున్నామని తెలిపారు. సిద్దిపేటలో ఆ పథకం కింద రూ.20.37 కోట్లు, సిరిసిల్లకు రూ.25 కోట్లు చెల్లించామని స్టేట్‌మెంట్లను ప్రదర్శించారు.మహిళా జర్నలిస్ట్ రేవతి మరియు ఆమె భర్త అరెస్ట్ విషయాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అసెంబ్లీ సభలో ముందుకు తీసుకువచ్చారు. గ్రామాల్లో కరెంట్ రావడం లేదని, పంట ఎండిపోతుందని జర్నలిస్టులు ప్రశ్నించినందుకు వారిపై కేసులు పెడుతున్నారని ఆరోపించారు. మహిళా జర్నలిస్టులపై కేసులు పెట్టే దుస్థితి ఏ ప్రభుత్వంలోనూ లేదని వారు తీవ్రంగా విమర్శించారు.ఈ విషయంపై మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, జర్నలిస్టు రేవతి అరెస్ట్‌పై స్పష్టతను అందించారు. అలాంటి వీడియోలను సమర్థిస్తున్నా రంటే బీఆర్ఎస్ ఎంతటి ఫ్రస్టేషన్‌లో ఉందో అర్థమవుతోందని వ్యాఖ్యానించారు. జర్నలిస్టుల పట్ల తమకు గౌరవం ఉందని, ఇంతవరకు కాంగ్రెస్ పార్టీ సొంత పత్రికలు లేదా సొంత టీవీలను పెట్టుకోలేదని తెలిపారు. జర్నలిస్టు రేవతికి సంబంధించిన వీడియోను చూస్తే, ఆమె ఎలాంటి భాషను ఉపయోగించారో అందరికీ స్పష్టంగా తెలుస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. వెంటనే జర్నలిస్టులకు మద్దతుగా మాట్లాడిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని కోరారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు

# అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్

**హనుమకొండ,తెలంగాణ ముచ్చట్లు:**

రాష్ట్రంలో అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కోసం పోరాడుతామని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ ఉద్ఘాటించారు. శనివారం హనుమకొండ బాల సముద్రంలోని గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్‌లో హనుమకొండ, వరంగల్ జిల్లాల టీయూడబ్ల్యూజే జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. హనుమకొండ జిల్లా అధ్యక్షులు గడ్డం రాజిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న విరాహత్ అలీ మాట్లాడుతూ జర్నలిస్టులకు అక్రిడిటేషన్‌ల విషయములో కొందరు చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని అన్నారు. డెస్క్ జర్నలిస్టులతో సహా అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ అందే విధంగా టీయూడబ్ల్యూజే కృషి చేస్తుందని అన్నారు. నేడు అక్రిడిటేషన్‌లు అంగట్లో సరుకుగా మారాయని, గత ప్రభుత్వ హయాంలో ఇష్టానుసారముగా అక్రిడిటేషన్ నిబంధనలు పెట్టి చిన్న పత్రికలను ఏబీసీడీలుగా వర్గీకరించారని, బాషా ప్రాతిపదిక నిబంధనతో ఉర్దూ పత్రికలకు అన్యాయం చేస్తే కోర్టుకు వెళ్లి ఆ నిబంధనలను తొలగించామని అన్నారు. అలాగే జర్నలిస్టులకు ఆరోగ్య పథకం కావాలని, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని టీయూడబ్ల్యూజే పోరాడుతున్న దని, ఇటీవలే ఆర్థిక శాఖ, ఆరోగ్య శాఖ మంత్రులను కలిసి విన్నవించడం జరిగిందని, ప్రభుత్వ ఉద్యోగులతో సంబంధం లేకుండా ప్రత్యేకంగా జేహెచ్ఎస్ ప్రారంభించాలని కోరగా వారు సానుకూలంగా స్పందించారని అన్నారు. ఇప్పటికే ప్రెస్ అకాడమీ ద్వారా మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలకు లక్ష రూపాయలతో పాటు జర్నలిస్టు భార్యకు



ఐదేళ్ల పాటు నెలకు రూ. 3వేల పెన్షన్ అందించడం జరుగుతున్నదని, జర్నలిస్టుల ఆరోగ్య పరిరక్షణ కోసం టీయూడబ్ల్యూజే కృషి చేస్తూనే వాటి కుటుంబాలను ఆదుకునేందుకు టీయూడబ్ల్యూజే కృషి చేస్తున్నదన్నారు. రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా జర్నలిస్టుల సంక్షేమం కోసం పోరాడే సంఘం టీయూడబ్ల్యూజే మాత్రమేనని, ఏ ప్రభుత్వానికి భజన చేయలేదు కనుకనే డెబ్బై ఏండ్లుగా టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్రంలో మొనగాడు సంఘంగా జర్నలిస్టుల గుండెల్లో నిలిందని అన్నారు. డెస్క్ జర్నలిస్టులతో సహా జర్నలిస్టుల అక్రిడిటేషన్ లపై ఇతరులు చేస్తున్న గ్లోబెల్ ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంనారాయణ మాట్లాడుతూ జిల్లాల్లో నిర్మాణ పరంగా టీయూడబ్ల్యూజేను పటిష్ఠం చేయాలని సూచించారు. హైదరాబాద్ తరువాత వరంగల్, హనుమకొండ జిల్లా కేంద్రాలు కీలకమైనవి అని, నిరంతరం జర్నలిస్టుల సమస్యలపై పోరాడుతూ సంఘం ప్రతిష్టను పెంచాలని సూచించారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఏదైనా జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, అక్రిడిటేషన్‌లు అర్హులైన వారందరికీ అందేలా పోరాడాలన్నారు. ఈ సమావేశంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపల్లి మధు,సీనియర్ నాయకులు దాసరి క్రిష్టా రెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్షులు ఎం. రాంచందర్, హనుమకొండ, వరంగల్ జిల్లా కార్యదర్శులు తోట సుధాకర్, మట్టా దుర్గా ప్రసాద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంకనాల సంతోష్, పి. వేణు మాధవ్, ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారపు సదయ్య, జాతీయ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎం. రజనీకాంత్,గుంటి విద్యాసాగర్, రెండు జిల్లాల ఆఫీసు బేరర్లు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



## 1000 రూపాయిల గిఫ్ట్... 51 లక్షలమోసం

**న్యూఢిల్లీ, తెలంగాణ ముచ్చట్లు :**

ఈ రోజుల్లో, చాలా పనులు ఆన్‌లైన్‌లో జరుగుతున్నాయి. కూరగాయలు కొనడం నుంచి క్యాబ్ బుకింగ్ వరకు అన్ని పనులను అరచేతిలోని మొబైల్ నుంచే చేయవచ్చు. ఇప్పుడు, జేబులో ఎక్కువ డబ్బును కూడా తీసుకువెళ్లడం లేదు. నగదు లావాదేవీలు జఖఎ ద్వారా జరుగుతున్నాయి. ఈ ఆన్‌లైన్ గేమ్ ప్రజల పనులను సులభంగా మార్చింది ఐ అందరికీ బాగా నచ్చింది. అదే సమయంలో, అనేక సమస్యలు కూడా సృష్టించింది. ఆన్‌లైన్ లావాదేవీల వల్ల చాలామంది ప్రజలు మోసాల బాధితులుగానూ మారుతున్నారు.ఇటీవలి కాలంలో డిజిటల్ అరెస్ట్ చాలా వేగంగా వ్యాపించింది. షేర్ మార్కెట్‌లో భారీ లాభాలు వస్తాయని చెబుతూ ప్రజలను మోసం చేస్తున్నారు. ఇదే తరహాలో, ఇటీవల మరో పెద్ద మోసం వెలుగులోకి వచ్చింది. కేవలం రూ.1,000 ఓచర్ కోసం ఒక మహిళ రూ.51 లక్షలు పోగొట్టుకుంది. దిల్లీ సమీపంలోని గ్రేటర్ నోయిడా ప్రాంతానికి చెందిన మీను రాణి అనే మహిళను సోషల్ మీడియా ఫ్లాట్‌ఫామ్ ద్వారా ఓ అపరిచితుడు సంప్రదించాడు. తన పేరు హరి సింగ్ అని, తాను 15 సంవత్సరాల అనుభవం ఉన్న పెట్టుబడి నిపుణుడిని అని పరిచయం చేసుకున్నాడు. మీను రాణితో మాట్లాడిన తరువాత, ఆమెను ఒక వాట్సాప్ గ్రూపులో చేర్చాడు. ఆ తర్వాత, అదే గ్రూపులోని మరొక మహిళ మీను రాణిని సంప్రదించింది. మహిళా పెట్టుబడిదారులకు రూ. 1000 విలువైన అమెజాన్ ఓచర్‌లు పంపుతున్నట్లు రెండో మహిళ మీను రాణికి చెప్పింది. దీని కోసం ఆమె తన అమెజాన్ ఖాతాలోకి లాగిన్ అవ్వాలని సూచించింది. మీను రాణి అమెజాన్ అకౌంట్‌లోకి లాగిన్ అయిన వెంటనే ఆమెకు వెయ్యి రూపాయలు వచ్చాయి. దీంతో, ఆ వాట్సాప్ గ్రూప్ మీద మీను రాణికి నమ్మకం కుదిరింది. సరిగ్గా ఇక్కడే ఆమె సైబర్ మోసగాళ్ల ఉచ్చులో పడింది. ఆన్‌లైన్ మాయగాళ్లు మీను రాణి నమ్మకాన్ని గెలుచుకున్నారు ఐ స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడి పెట్టాలని ఆమెను ప్రలోభ పెట్టారు. తమకు షేర్ మార్కెట్ అంటే కొట్టిన పిండి అని ఐ ఒక్క నెలలో మూడు నుంచి ఐదు రెట్ల లాభం ఇస్తామని హామీ ఇచ్చారు. దీనికి సాక్ష్యంగా, అదే గ్రూప్‌లో ఉన్న మరికొందరి గురించి చెప్పారు, వాళ్లు లక్షలు ఆర్జిస్తున్నట్లు నమ్మించారు. మీను రాణి తన బంధువుల నుంచి డబ్బు అప్పుగా తీసుకొని చిన్న మొత్తాలలో పెట్టుబడి పెట్టింది. ఆ కేటుగాళ్లు, మీను రాణి పెట్టుబడిపై లాభాలు వచ్చాయంటూ నకిలీ యాప్‌లలో లాభాలు చూపించారు. కానీ, డబ్బును ఆమె చేతికి ఇవ్వలేదు. ఆశ పెరిగిపోయిన మీను రాణి మరింత డబ్బు పెట్టుబడి పెట్టడానికి బంధువుల నుంచి ఇంకా రుణం అడిగింది. ఓ బంధువుకు అనుమానం వచ్చి ఆరా తీయగా ఈ మోసం మొత్తం బయటపడింది. అప్పటికే రూ. 51 లక్షలు పోయాయి. ఎవరైనా సోషల్ మీడియా ద్వారా మిమ్మల్ని సంప్రదించి డబుల్ లాభాలు, ట్రిపుల్ లాభాలు అని ఊదరగొట్టి ఐ డబ్బులు పెట్టుబడి పెట్టమని అడగవచ్చు. అదంతా మోసమని గ్రహించండి, అలాంటి మాయగాళ్ల ఉచ్చులో పడకండి. ఒకవేళ మీరు పెట్టుబడి పెట్టాలనుకుంటే, ముందుగా ఆ లావాదేవీ చేస్తున్న యాప్‌పై దృష్టి పెట్టండి. మిమ్మల్ని సంప్రదించిన వ్యక్తి నిజాయితీపరుడో, కాదో తెలుసుకోవడానికి అతని పేరును, అతని కంపెనీ గురించి గూగుల్‌లో శోధించండి. ఒకవేళ మీ డబ్బు ఇరుక్కుపోతే సమయం వృథా చేయకుండా "నేషనల్ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930 కు కాల్ చేసి మీ ఫిర్యాదును నమోదు చేయండి.



## ధర్మ సమాజ్ పార్టీ రెండవ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

డి.ఎస్.పి ఉద్యమ మార్గదాత బహుజన చక్రవర్తి కాన్షీరాం 91వ జయంతి. శనివారం ధర్మసమాజ్ పార్టీ రాష్ట్ర కమిటీ అదేశాలమేరకు వనపర్తి జిల్లా పెద్దమందడి మండలంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రెండవ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జ్, జిల్లా ఉపాధ్యక్షులు నత్తి సుధాకర్ మహారాజ్, నత్తి భార్గవి మహారాణి దంపతులిద్దరూ కలిసి జెండా ఆవిష్కరణ చేశారు. వారు మాట్లాడుతూ.. కన్షీరాం చెప్పిన మాట ఏమిటంటే ఓటు అమ్ముకుంటే మన కన్నబిడ్డలను మనమే అమ్ముకున్నట్లు అని ఓటు హమారా రాజ్ తుమారా నైహి చలేగా నైహి చెలేగా ఓట్లు మావి రాజులు మీరవుతారా ఇకపై చెల్లదు చెల్లదు ఓటు హమారా రాజ్ హమారా అని ఈ ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప బహుజన వీరుడని చెప్పారు.అనంతరం మద్దిగట్ల గ్రామపంచాయతీ ఆవరణంలో జండా ఆవిష్కరణ పెద్దమందడి మండల అధ్యక్షులు రామగళ్ల ఈశ్వర్ మహారాజ్ చేతుల మీద జెండా ఆవిష్కరణ మరియు బహుజన చక్రవర్తి కాన్షీరాం గారి 91వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో నాయకులు మధు మహారాజ్, శాంతన్న,ఎలీషామహారాజ్, భగవంతు మహారాజ్,రాజు మహారాజ్,బ్రదర్ శ్రీనివాసులు, విజయ్,అయ్యన్న,రాములు మహారాజ్, రామదాసు, భిలాయి నాగేంద్రం,జుంపాల నాగరాజు,పాలెం వెంకటయ్య,రాధ మహారాణి,నాగన్న,యువకులు, గ్రామ పెద్దలు ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో డీ లిమిటేషన్ సెగలు

మొదటిపేజీ తరువాయి

డీఎంకే విష ప్రచారం చేస్తుంటే.. దానికి కాంగ్రెస్ జత అయ్యిందన్నారు బీజేపీ ఎంపీ లక్ష్మణ్.లేని అంశంపై అఖిలపక్ష సమావేశం ఎందుకు అని ప్రశ్నించారు ఎంపీ లక్ష్మణ్. ముందు ఆరు గ్యారంటీలపై అఖిలపక్ష సమావేశం పెట్టాలని డిమాండ్ చేశారు. ఆరు గ్యారంటీలపై అఖిలపక్షానికి బీఆర్ఎస్ కూడా డిమాండ్ చేయాలన్నారు లక్ష్మణ్.ఇటీవల కూడా కేంద్రం నుంచి తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రాజెక్టులు రాబట్టడం కోసం అఖిలపక్షం నిర్వహించింది తెలంగాణ ప్రభుత్వం. కానీ.. రకరకాల రాజకీయ, రాజకీయేతర కారణాలు చూపుతూ రెండు ప్రధాన పార్టీలైన బీజేపీ, బీఆర్ఎస్ ఆల్ పార్టీ మీటింగ్‌కు డుమ్మా కొట్టాయి. ఇప్పుడు కూడా అఖిలపక్షానికి వెళ్లేది లేదని తెగేసి చెప్పాయి. మొన్నటి ఆల్ పార్టీ మీటింగ్‌కు మజ్లిస్ నుంచి అసదుద్దీన్ తప్పిస్తే.. విపక్ష ఎంపీ ఒక్కరు కూడా హాజరు కాలేదు. ఇప్పుడు డీలిమిటేషన్ పేరుతో.. మళ్లీ మరో అఖిలపక్షానికి రెడీ అయింది కాంగ్రెస్. మరి ఈ సమావేశానికి ఎవరు హాజరవుతారు, ఎప్పుడు నిర్వహిస్తారన్నది.. హాట్ టాపిక్‌గా మారింది.

## దళిత ఉపాధ్యాయులపై అక్రమ సస్పెన్షన్‌ను ఎత్తివేయాలి



**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

వనపర్తి జిల్లా పానగల్ బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన సంఘటనలపై వివాదం కొనసాగుతోంది. ఇటీవల జరిగిన వార్షికోత్సవ కార్యక్రమంలో కొన్ని అపోహలు, వక్రీకరణల కారణంగా కొంతమంది ఉపాధ్యాయులపై అన్యాయంగా సస్పెన్షన్ విధించబడిందని విద్యార్థి సంఘాలు, సామాజిక సంస్థలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి.ఈ వివాదంపై ఎమ్ఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు సందే కార్తీక్ మాదిగ మాట్లాడుతూ..పాఠశాలలో జరిగిన సంఘటన వేరు – ప్రచారం వేరు. ఉపాధ్యాయుల వాదనలు వినకుండా ఏకపక్షంగా సస్పెన్షన్ విధించడం అన్యాయం అని పేర్కొన్నారు.

**ఏం జరిగింది?**

ఈనెల 5వ తేదీన జరిగిన వార్షికోత్సవ వేడుకల సందర్భంగా, కొంతమంది విద్యార్థులు శాస్త్రబద్ధమైన క్రమశిక్షణకు విరుద్ధంగా ప్రవర్తిస్తున్నారని ఉపాధ్యాయులు గమనించారు. దీనిపై వారికి క్రమశిక్షణా చర్యలు చేపట్టినట్లు సమాచారం. అయితే, కొంతమంది ఉపాధ్యాయులు తమ స్వంత ప్రయోజనాలకు అనుగుణంగా విద్యార్థి సంఘాలను రంగంలోకి దించి అవాస్తవ ఆరోపణలు, తప్పుడు ప్రచారాలతో వాస్తవాలను వక్రీకరించారని ఆరోపణలు ఉన్నాయి.ఈ నేపథ్యంలో, ఏకపక్ష విచారణ ఆధారంగా టీచర్లను (సస్పెండ్) చేయడాన్ని విద్యార్థి సంఘాలు, సామాజిక ఉద్యమాలు ఖండిస్తున్నాయి. ఈ చర్య వెనుక రాజకీయ కుట్ర కోణాలు ఉన్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.నిజనిర్ధారణ సంఘం ఏర్పాటు చేయాలి .ఈ వివాదంపై సమగ్ర విచారణ జరిపి, తక్షణమే నిజనిర్ధారణ సంఘం ఏర్పాటు చేయాలని ఎమ్ఎస్ఎఫ్, పీడీఎస్‌యూ, బీఎస్ఎఫ్ఐ, ధర్మ సమాజ్ పార్టీ నేతలు డిమాండ్ చేశారు.ఉపాధ్యాయుల కాల్ డేటాను పరిశీలిస్తే ఎవరు విద్యార్థి సంఘాలను రప్పించారో నిజాలు బయటపడతాయని కూడా వారు అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా కార్తీక్ మాదిగ మాట్లాడుతూ..పండితులు, ఉపాధ్యాయులను లక్ష్యంగా చేసుకుని ఎలాంటి ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం, వారి పరువును దెబ్బతీయడం దుర్మార్గం. పాఠశాలలో ఎప్పుడూ ఫిర్యాదులు లేని, నిబద్ధతతో పనిచేసే ఉపాధ్యాయులను ఇలా లక్ష్యంగా చేసుకోవడం తగదు అని అన్నారు.క్రమశిక్షణ చర్యలు తప్పా?పాఠశాల ఉత్సవం సందర్భంగా ఆడపిల్లల కోసం ప్రత్యేకమైన గది ఏర్పాటు చేసినప్పటికీ, కొంతమంది విద్యార్థులు వ్యతిరేకంగా ప్రవర్తించడం చూసిన ఉపాధ్యాయులు, వారిని మందలించారని తెలుస్తోంది.

కానీ, దీన్ని తమ స్వార్థ ప్రయోజనాల కోసం వక్రీకరించి, ఉపాధ్యాయులపై అసత్య ఆరోపణలు చేయడం దుర్మార్గం అని విద్యార్థి సంఘాల నాయకులు పేర్కొన్నారు.అక్రమ సస్పెన్షన్ ఎత్తివేయకుంటే ఆందోళనదళిత ఉపాధ్యాయులను లక్ష్యంగా చేసుకుని, రాజకీయ ప్రయోజనాల కోసం కుట్రపూరితంగా వ్యవహరించడాన్ని తాము సహించబోమని పీడీఎస్‌యూ, బీఎస్ఎఫ్ఐ, ఎమ్ఎస్ఎఫ్, ధర్మ సమాజ్ పార్టీ నాయకులు హెచ్చరించారు. తక్షణమే సస్పెన్షన్ రద్దు చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర ఉద్యమాలు చేపడతామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పవన్ కుమార్, బీఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి దాస్, మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా సీనియర్ నాయకులు గంధం లక్ష్మయ్య మాదిగ, మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కళ్యాణ్, ఎమ్ఆర్‌పీఎస్ మండల అధ్యక్షులు పెరుమాండ్ల రామకృష్ణ, ఏఐఎస్ఎఫ్ నాయకులు శ్రీను, ఎమ్ఎస్ఎఫ్ నేతలు స్వామి మాదిగ, ఆది ప్రభాస్ మాదిగ, తరుణ్ మాదిగ, వినోద్ మాదిగ, శ్రీను మాదిగ, ధర్మ సమాజ్ పార్టీ నాయకులు అశోక్, బత్తిని రామకృష్ణ, ప్యాట లక్ష్మణ్, ప్యాట జానీ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణాజలాలపై చర్చిద్దామా..

మొదటిపేజీ తరువాయి

సిద్ధమని వెల్లడించారు. ఈ సవాలుకు కెసీఆర్ సిద్ధమా లేదో చెప్పాలన్నారు. రోజులు 10 టీఎంసీలు తరలించుకుపోయే ప్రాజెక్టులు పక్క రాష్ట్రం నిర్మిస్తుంటే కెసిఆర్ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించారని గుర్తు చేశారు. ఒక సామాన్య రైతు గ్రీన్ ట్రైబ్యునల్‌కు వెళితే విధి లేని పరిస్థితుల్లో ఆనాటి ప్రభుత్వం ఇంప్లీడ్ అయి ందన్నారు. రోజా రొయ్యల పులుసు తిని విశ్వాసం చూపిన కెసిఆర్? రాజకీయ భిక్ష పెట్టిన పాలమూరును మాత్రం రేవంత్ పట్టించుకోలేదన్నారు.

## ఎస్సీ వర్గీకరణ చేసిన కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు

**హనుమకొండ, తెలంగాణ ముచ్చట్లు :**

హనుమకొండ చౌరస్తాలోని రామకృష్ణ హాస్పిటల్‌లో డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ హన్మకొండ జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ సభాధ్యక్షులుగా ఎమ్మార్పీఎస్ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా బొట్ల బిక్షపతి మాదిగ పాలడుగు శ్రీనివాస్ మాదిగలు హాజరయ్యారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులు బొట్ల బిక్షపతి మాదిగ పాలడుగు శ్రీనివాస్ మాదిగల మాట్లాడుతూ రాష్ట్రంలో వర్గీకరణ జరిగినందుకు సంతోషంగా ఉన్నామని అన్నారు. డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ దేశంలోనే మొదటి రాష్ట్రంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వము చేసినందుకు ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతూ, మాదిగలకు న్యాయం ప్రభుత్వ పరంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఈ ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికి మరియు ఎమ్మెల్యేలు మంత్రులు ఎంపీలకు కృతజ్ఞత తెలియజేశారు. మాదిగలను అక్కున చేర్చుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ . కాంగ్రెస్ పార్టీతోనే ఏదైనా సాధించవచ్చు. కాంగ్రెస్ పార్టీకి మాదిగల అందరి తరపున కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామని. మాదిగల ముఖ్య నాయకులతో చేసిన కార్యక్రమం విజయవంతం చేసినందుకు మాదిగ నాయకులకు కూడా ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న హనుమకొండ జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ ఉపాధ్యక్షులు రణధీర్ మాదిగ వినయ్ మాదిగ శ్వేత మాదిగ సుధాకర్ మాదిగ మేరీ మాదిగ శనిగారపు అనిత మాదిగ రాములు మాదిగ వీరేశం మాదిగ కన్నారపు పరుశురాములు మాదిగ బొల్లంపల్లి శ్రీనివాస్ బందారపు లక్ష్మయ్య మేకల కృష్ణ రోడ్ల మురళీకృష్ణ పి.విక్రమ్ తదితర మాదిగ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సర్వే నెంబర్ 909లో రిజిస్ట్రేషన్ చేయుటకు అనుమతి లభించింది

**పెద్దపల్లి- తెలంగాణ ముచ్చట్లు :**
సుల్తానాబాద్ మున్సిపాలిటీ పరిధిలో గల సర్వే నెంబర్ 909 లో రిజిస్ట్రేషన్ చేయుటకు అనుమతి లభించిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.
సుల్తానాబాద్ మున్సిపాలిటీలోని సర్వే నెంబర్ 909 లో మొత్తం 15 ఎకరాల 19 గుంటల భూమి ఉందని, వీటిలో 1 ఎకరం 13 గుంటల భూమి మాత్రమే రోడ్ల క్రింద ఉందని, మిగిలింది పట్టా భూమి అని తెలిపారు. సబ్ రిజిస్టర్ కార్యాలయంలో, సిసిఏ రికార్డులు కూడా వీటిని ధ్రువీకరిస్తున్నాయని అన్నారు.
సర్వే నెంబర్ 909/1, 909/2, 909/అ క్రింద ఉన్న భూమి పట్టా భూమి అని ధృవీకరించామని, ఈ భూమి ని రిజిస్ట్రేషన్ చేయరాదని ఎక్కడ లేదని, పట్టా భూమికి రిజిస్ట్రేషన్లు చేయాలని ప్రజల నుంచి పలు దరఖాస్తులు వచ్చాయని, దీనిపై ఐజి ,డీఐజీను సంప్రదించగా రిజిస్ట్రేషన్ చేయవచ్చని తెలియజేసారని అన్నారు. సర్వే నెంబర్ 909 లో గల రొడ్డుకు ఉన్న 1 ఎకరం 13 గుంటల భూమి రిజిస్ట్రేషన్ చేయరాదని, సర్వే నెంబర్ 909/1, 909/2, 909/అ క్రింద ఉన్న భూమి పట్టా భూమి రిజిస్ట్రేషన్ చేయుటకు ఎటువంటి ఆటంకాలు లేవని కలెక్టర్ తెలిపారు. సుల్తానాబాద్ మున్సిపాలిటీ పరిధిలో సర్వే నెంబర్ 909/1, 909/2, 909/అలలో రిజిస్ట్రేషన్ చేయవచ్చని, మెయిన్ సర్వే నెంబర్ 909లో మాత్రం రిజిస్ట్రేషన్ చేయడానికి వీలు లేదని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



# డ్రగ్స్ నష్టాలపై విస్తృత ప్రచారం కల్పించాలి

**మాదక ద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు**

**మాదక ద్రవ్యాల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించిన అదనపు కలెక్టర్**

**పెద్దపల్లి- తెలంగాణ ముచ్చట్లు :**
జిల్లాలో మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై విస్తృత ప్రచారం కల్పించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో మాదకద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా నార్కోటిక్ కంట్రోల్ సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న ఎన్‌డిపిఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాధక ద్రవ్యాల వాడకం నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి చేయాల్సిన విస్తృత ప్రచారం వంటి పలు అంశాలను సుదీర్ఘంగా చర్చించారు. అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, డ్రగ్స్, మాదకద్రవ్యాల నియంత్రణ కోసం జిల్లా నార్కోటిక్ సమావేశంలో పాల్గొనే ప్రతి శాఖ ప్రత్యేక కార్యచరణ రూపొందించుకొని అమలు చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఉన్న కస్తూర్బా గాంధీ విద్యాలయాలు, మోడల్ పాఠశాలలు, వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో డ్రగ్స్, మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై వైద్య అధికారులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. డ్రగ్స్ వల్ల కలిగే విపరీత పరిణామాలపై అవగాహన వివరిస్తూనే సమాంతరంగా వాటి నియంత్రణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని, మాదక ద్రవ్యాల రవాణా, సాగు, వినియోగం నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సిలింగ్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలనీ వైద్యారోగ్య శాఖ అధికారులకు సూచించారు. గోదావరిఖని ఆసుపత్రిలో 10 పడకల డీ అడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని, అవసరమైన వారికి ఇక్కడ చికిత్స అందించాలని అదనపు కలెక్టర్ సూచించారు. అటవీ శాఖ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములు పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. జిల్లాలోని ఆసుపత్రులు, మెడికల్ షాపులలో స్టాక్ వివరాలను ప్రతి నెల తనిఖీ చేయాలని అదనపు కలెక్టర్ డ్రగ్ ఇన్స్ పెక్టర్ కు సూచించారు. చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బ తింటుందని, ఆలోచనా విధానం, ఆలోచనా శక్తి నశిస్తాయని అన్నారు. భావితరాలు మాదక ద్రవ్యాల పట్ల ఆకర్షితులు కాకుండా వారికి సమాజంలో మంచి, చెడు తెలియజేయాలని అదనపు కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, పెద్దపల్లి ఏసీపీ గజ్జి క్రిష్ణ, కలెక్టరేట్ పర్యవే క్షకులు ప్రకాష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలి..





**హనుమకొండ, తెలంగాణ ముచ్చట్లు :**
పరకాల నియోజకవర్గ యువత, మహిళలు స్వయం ఉపాధి, ఉద్యోగ ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా అధికారులు తోడ్పడాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో పరకాల నియోజకవర్గం పరిధిలోని కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్, ట్రైనింగ్ సెంటర్, పాల డెయిరీల ఏర్పాటు, పరకాల నియోజకవర్గ నిరుద్యోగ యువతీయువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే జాబ్ మేళా నిర్వహణ పై హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. మహిళలకు ఇస్తున్న కుట్టు శిక్షణ కార్యక్రమం, ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటుకు సంబంధించిన అంశాలను జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను ఎమ్మెల్యేకు వివరించారు. టెక్స్టైల్ పార్క్, పాల డెయిరీకి సంబంధించిన వివరాలను జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కౌసల్య దేవి ఎమ్మెల్యేకు తెలియజేశారు. టెక్స్టైల్ పార్క్, పాల డెయిరీల ఏర్పాటు, జాబ్ మేళా తదితర అంశాలపై కలెక్టర్లు, అధికారులతో ఎమ్మెల్యే చర్చించారు. ఈ సమావేశంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు, యువత సంక్షేమం కోసం చేపడుతున్న వివిధ కార్యక్రమాలలో ఎన్నారైల భాగస్వామ్యమయ్యేలా కలెక్టర్లు కృషి చేయాలన్నారు. మహిళలు, యువత ఉపాధి సాధించేలా అధికారులు శిక్షణ కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. సబ్సిడీ పథకాలు అందేలా సమన్వయంతో చర్యలు చెపడదామన్నారు. రైతులతో ఏర్పాటు చేసిన సొసైటీలు పాడి రంగంలో రాణించే విధంగా పాల డెయిరీల ఏర్పాటు చేయడానికి ముందస్తుగా స్ఫూర్తిగా నిలుస్తున్న ముల్కనూర్ సొసైటీ లో శిక్షణ కార్యక్రమం నిర్వహించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. రెండు రోజులపాటు శిక్షణ కార్యక్రమాల రూపకల్పనకు ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. ఒక్కో బ్యాచ్‌కు రెండు రోజుల పాటు ఇచ్చే శిక్షణలో సొసైటీ నిర్వహణకు సంబంధించిన వివిధ అంశాల పై రైతు సొసైటీ సభ్యులకు అవగాహన కల్పించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. డెయిరీల ఏర్పాటు కు అనువైన స్థలాలను వెంటనే గుర్తించాలని, అందుకు సంబంధించిన ప్రక్రియ ను పూర్తి చేయాలన్నారు. పాడీలో కొత్త రైతులను ప్రోత్సహించేవిధంగా గుర్తించాలన్నారు.
ఆ బాధ్యతను ఏపీఎంలకు అప్పగించాలన్నారు. రైతులకు వివి ధ రకాల ప్రోత్సాహకాలను కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు అందిస్తున్నాయని, వాటిని రైతులకు అందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. వచ్చే నెల నాలుగవ తేదీన దామెర మండలానికి రాష్ట్ర ఇటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు హాజం వుతున్నారని పేర్కొన్నారు. నియోజకవర్గంలో చిన్న తరహా పరిశ్రమల స్థాపన ఉన్న అవకా శాలను అధికారులు పరిశీలించాలని అన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు లభించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటి వరకూ దాదాపుగా 3వేల 500మంది ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం నమోదై ఉన్నారని, నిరుద్యో గులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేం దుకు ఏప్రిల్ 4వ తేదీన జాబ్ మేళా నిర్వహి స్తున్నామని, ఇందుకు 50 వరకు వివిధ సంస్థలు, కంపెనీలు వస్తున్నాయన్నారు. ఈ అవకాశాన్ని నియోజకవర్గ యువత సద్వినియోగం చేసుకునేలా అధికారులు తోడ్పాటు అందించాలన్నారు. ఈ సమావేశంలో హనుమకొండ, వరంగల్ జిల్లాలకు సంబంధించిన అధి కారులు పాల్గొన్నారు.

# జిల్లాలోని 10 మండలాల్లోని 64 పాఠశాలలు, వసతి గృహాల్లో స్ఫూర్తి కార్యక్రమం

**వరంగల్ జిల్లా, తెలంగాణ ముచ్చట్లు :**
వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశాల మేరకు శనివారం జిల్లాలోని 10 మండలాల్లోని 64 పాఠశాలలు, వసతి గృహాల్లో చదువుతున్న 6 నుండి 9 తరగతి విద్యార్థులకు స్ఫూర్తి కార్యక్రమం జిల్లా అధికారుల పర్యవేక్షణలో నిర్వహించడం జరిగింది. వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆలోచనల మేరకు విద్యార్థుల్లో జీవన నైపుణ్యాలు పెంపొంది ంచేందుకు జిల్లాలో మొట్టమొదటిసారిగా వినూత్న రీతిలో ఈ నెల 8వ తేదీన జిల్లాలో శ్రీకారం చుట్టడం జరిగింది. విద్యార్థులకు అనుభవం కలిగిన రిటైర్డ్ ఉపాధ్యాయులు జిల్లా అధికారుల సమన్వయంతో విద్యార్థులకు ఉద్వేగాలను ఎదుర్కొనే నైపుణ్యాల పై వివరించి




వారిలో ఆత్మస్థైర్యం కల్పించడం జరిగింది. ఇది వరకే వరంగల్ జిల్లాలోని 13 మండలాల్లో విద్యానభ్యసిస్తున్న 6 నుండి12 వ తరగతి ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల బాల బాలికలు ప్రతి శనివారం నాలుగు వారాల పాటు స్ఫూర్తి కార్యక్రమాలను నిర్వహించి 10, 12 తరగతి పరీక్షలకు హాజరు అయ్యే విద్యార్థులకు ప్రోత్సహిస్తూ వారికి ఎదురయ్యే సమస్యలు పోటీ తత్వం, అడ్డంకులు, సవాళ్లు, అనుకోని పరిస్థితులు , ఒత్తిడీలు, ఎత్తుగడలు, సమయస్ఫూర్తి తదితర అంశాలపై ఒత్తిడిని జయించి సామర్థ్యాలు పెంపొందించుకోనే విధంగా ఈ కార్యక్రమం ద్వారా వివరించి ప్రోత్సహించడం జరిగింది. ఈ కార్యక్రమాలలో డిఆర్డీఓ కౌసల్యాదేవి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులుగా నియమించిన వివిధ శాఖల జిల్లా అధికారులు ఆయా పాఠశాలల వసతి గృహాల ప్రిన్సిపాల్‌లు, రిటైర్డ్ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాలకు క్రీడా సామాగ్రి అందించిన కొలిన్స్ ఏరోస్పేస్ సంస్థ

**మొగుళ్లపల్లి, తెలంగాణ ముచ్చట్లు :**
మండల కేంద్రంలో కొలిన్స్ ఏరోస్పెస్సంస్థ ప్రతినిధుల బృందం మొగుళ్లపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థుల కు క్రీడల్లో మక్కువ పెంపొందించేందుకు ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు భాగ్యశ్రీ, పిజికల్ డైరెక్టర్. గుండెల్లి రాజయ్యకు కొలిన్స్ ఏరోస్పేస్ సంస్థ ప్రతినిధుల బృందం పాఠశాలకు దాదాపు రెండు లక్షల విలువ గల క్రీడా సామాగ్రిని శనివారం రోజున బహుకరించడం జరిగింది. సంస్థ ప్రతినిధి పోలినేని రామారావు, మాట్లాడుతూ. ఈ క్రీడా సామాగ్రితో పిల్లలు శారీరకంగా, మానసికంగా అభివృద్ధి చెంది చదువుల్లో రాణించాలని, క్రీడల్లో జిల్లా ,రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా హెడ్ మాస్టర్, ఫిజికల్ డైరెక్టర్ సంయుక్తంగామాట్లాడుతూ. క్రీడా సామాగ్రిని పిల్లలకు సక్రమంగా వాడుతామని వారికి హామీ ఇస్తూ. పాఠశాల తరపున ప్రతినిధుల బృందం వారికి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. కార్య క్రమంలో ఉపాధ్యాయులు వెంకన్న, కళ్యాణి, సురేందర్, రాజు, కుమార స్వామి, అనిల్ కుమార్, లలిత, విజయభాస్కర్, రాజయ్య, శ్రీకళ, విద్యార్థులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య నిర్వహణలో అలసత్వాన్ని సహించేది లేదు





**వరంగల్ జిల్లా, తెలంగాణ ముచ్చట్లు :**
పారిశుద్ధ్య నిర్వహణలో అలసత్వాన్ని సహించేది లేదని బల్దియా కమిష నర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే స్పష్టం చేశారు. శానిటేషన్ తనిఖీల్లో భాగగా కమిషనర్ శనివారం 57వ డివిజన్ ఎన్‌జీఓస్ కాలనీలో క్షేత్ర స్థాయిలో పర్యటించి కొనసాగుతున్న పారిశుధ్య ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ పారిశుద్ధ్య సిబ్బంది విధి నిర్వహణలో భాగంగా నిర్వహిస్తున్న లాగ్ బుక్‌లను పరిశీలించి చేసిన పని గురించి అడిగి తెలుసు కొని మాట్లాడుతూ చేసిన పని నమోదుతో పాటు స్థానికుల సంతకాలు లాగ్‌బుక్‌లో తీసుకోవాలని జవాన్‌లకు పిన్ పాయింట్ ప్రోగ్రాం పై అవగాహన కలిగి ఉండాలని అందులో పేర్కొన్న అంశాలను ఖచ్చితం గా అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఎంహెచ్ఓ డా. రాజారెడ్డి సానిటరీ ఇన్స్పెక్టర్ సంపత్ రెడ్డి జవాన్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిని సద్వినియోగం చేసుకోండి

**- తహసీల్దార్ జాలి సునిత**

**మొగుళ్లపల్లి, తెలంగాణ ముచ్చట్లు :**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాలమేరకు మొగుళ్లపల్లి మండల తహసీ ల్దార్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం సోమ వారం నిర్వహించడం జరుగుతుందని తహసీల్దార్ జాలి సునిత అన్నారు. మండలంలోని అన్ని గ్రామా ల ప్రజలు తమ సమస్యలపై అర్జీలు పెట్టుకోవ చ్చనని సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో మండలంలోని అన్ని ప్రభుత్వ శాఖలకు సంబందించిన అధికారులు అందుబాటులో ఉంటారని తహసీల్దార్ జాలి సునిత తెలిపారు.

## నేడు ఇంటర్ పరీక్షలకు 93.6 శాతం విద్యార్థులు హాజరు

**-ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన**

**పెద్దపల్లి- తెలంగాణ ముచ్చట్లు :**
నేడు జిల్లాలో జరిగిన ఇంటర్ రెండవ సంవత్సరం సంవత్సరం పరీక్షకు 93.6 శాతం విద్యార్థులు హాజరు కావడం జరిగిందని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ రెండవ సంవత్సరం మ్యాథ్స్ 2బి, జువాలజి, హిస్టరీ 2 పరీక్షలు ప్రశాం తంగా జరిగాయని, ఈ పరీక్షకు 3895 మంది హాజరు కావాల్సి ఉండగా, 3647మంది హాజరు కాగా, 248 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని, ఈ రోజు 93.6 శాతం హాజరు నమోదు కావడం జరిగిందని, ఈ రోజు పరీక్ష ప్రశాంతంగా జరిగిందని ఇంటర్మీడియేట్ జిల్లా అధికారి కల్పన ఆ ప్రకటనలో తెలిపారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU

## జాతర ప్రభ బండ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి



**నర్సంపేట, తెలంగాణ ముచ్చట్లు :** గీసుకొండ మండలం కొమ్మాల లక్ష్మీ నరసింహ స్వామి జాతరను పురస్కరించుకొని నర్సంపేట నియోజకవర్గం నుండి వందలాదిగా కదిలిన కాంగ్రెస్ పార్టీ ప్రభ బండ్లను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మహబూబాద్ పార్లమెంట్ సభ్యుడు పోరిక బలరాం నాయక్ కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు ఈ సందర్భంగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ పూర్వం నుండి హెూలీ పర్వదినం నుండి ప్రారంభమయ్యే కొమ్మాల లక్ష్మీ నరసింహ స్వామి జాతరకు నర్సంపేట నియోజకవర్గంతో పాటు వరంగల్ జిల్లాలో ప్రభ బండ్లను కట్టే ఆనవాయితీ కొనసాగిస్తూ కాంగ్రెస్ పార్టీ తరపున నర్సంపేట నియోజకవర్గంలోని వందలాది గ్రామాల నుంచి ప్రభలు కట్టి లక్ష్మీ నరసింహ స్వామి జాతరలో ఉత్సాహంతో మెల తిరిగి లక్ష్మీ నరసింహ స్వామి కరుణాకటాక్షాలకు పాత్రులై ఈ ప్రాంతమంతా కూడా సుభిక్షంగా ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు అంతేకాకుండా కొమ్మల లక్ష్మీ నరసింహ స్వామి ఎంతో మహిమ గల దైవమని ఆ లక్ష్మీనరసింహస్వామి దీవెనలతో నర్సంపేట నియోజకవర్గంతో పాటు తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కాంగ్రెస్ ప్రభుత్వంలో బడుగు బలహీన వర్గాల ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని,పెద్ద ఎత్తున ప్రబల వెంట గ్రామాలలోని ప్రజలు, మహిళలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భాజా భజంత్రీలతో కాంగ్రెస్ పాటలతో నాట్యాలాడుతూ పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న ఇసుక సీజ్



**భద్రాద్రి ప్రతినిధి, తెలంగాణ ముచ్చట్లు :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం ఏడుల బయ్యారం పోలీస్ స్టేషన్ ప్రక్కన గల ఇండియన్ పెట్రోల్ బంక్ వద్ద రాత్రి సమయంలో, అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్నారు. గమనించిన ఒక పత్రిక రిపోర్టర్ సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేయడం ద్వారా పినపాక తహసిల్దార్ అద్దంకి నరేష్ స్పందించి రెవెన్యూ ఇన్స్పెక్టర్ మరియు బయ్యారం ఎస్సై రాజ్ కుమార్‌ను చర్యలు తీసుకోవాలని ఆదేశించడంతో అక్రమ ఇసుకను సీజ్ చేశారు. అక్రమంగా ఇసుకను రవాణా చేస్తే ఎటువంటి వ్యక్తులైన చర్య తీసుకుంటామన్నారు.

## బహుజన రాజ్యాధికార పితామహుడు కాన్షీరాం






**హన్మకొండ, తెలంగాణముచ్చట్లు :** బహుజన రాజ్యాధికార పితామహుడు, బహుజనుల ఆశా కిరణం మాన్యశ్రీ కాన్సిరాం అని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జువాలజీ విభాగం హెడ్ అలువాల సంజీవయ్య అన్నారు. బహుజన విద్యార్థి సంఘం (బి.యస్.ఫ్) ఆధ్వర్యంలో హన్మకొండలోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జిల్లా అధ్యక్షులు బొట్ల మనోహర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అలువాల సంజీవయ్య హాజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో 100కు 80 శాతం ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజల హక్కుల కోసం వారి రాజ్యాధికారం కోసం తన 31 యేటనే ఉద్యోగాన్ని వదులుకొని బహుజనులలో చైతన్యం తేవాడానికి రాజకీయాల్లోకి వచ్చి మొత్తం దేశంలో బహుజన రాజ్యాధికారం తీసుకురావడానికి కాశ్మీరు నుండి కన్యాకుమారి వరకు సైకిలు యాత్ర చేసిన గొప్ప మహానియులు కాన్సీరామ్ అని అన్నారు.విశిష్ట అతిథిలుగా హాజరైన రాజనీతి శాస్త్ర అసోసియేట్ ప్రొఫెసర్లు కవిత మరియు శ్రీదేవి మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన కుల నిర్మూలన పుస్తకం చదివి దానికి ప్రభావితమై దాంతో కులాన్ని నిర్మూలిద్దాం బహుజన రాజ్యాన్ని స్థాపిద్దామని ప్రజల్లోకి వెళ్లి ఓట్లు మావి-సీట్లు మీవా ఇకపై చెల్లదు ఇకపై చెల్లదు అని ప్రజల్లో చైతన్య నింపి భారతదేశంలోనే అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్‌లో బహుజన రాజ్యధికారాన్ని తీసుకువచ్చి మాయావతిని ముఖ్యమంత్రి చేసిన ఘనత కాన్షిరామ్‌దని అన్నారు. అంబేద్కర్ నిజమైన వారసుడు కాన్షిరామ్ అని ఆయన ఆశయా సాధన కోసం విద్యార్థులు కృషి చేయాలని తెలంగాణ రాష్ట్రంలో బహుజన రాజ్యధికారం తీసుకోవడమే లక్ష్యంగా విద్యార్థులు నిరుద్యోగులు అందరూ పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రాజేందర్ బహుజన విద్యార్థి సంఘం హనుమకొండ జిల్లా నాయకులు వర్కాల ప్రసన్న కుమార్ పాడుగుల వివేక్ బాషాపక ఉమేష్ మహ్మద్ అలీం పాష విద్యార్థులు అనూష రమ్య దివ్య అంజలి మానస కార్తిక్ అభిరామ్ సంజయ్ అనిల్ కారుణ్య కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### పరకాలలో..

**పరకాల, తెలంగాణ ముచ్చట్లు**

బహుజన కులాల రాజ్యాధికార సాధకుడు మాన్యశ్రీ కాన్షిరాం అని బహుజన సమాజ్ పార్టీ బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి శనిగరపు రాజు అన్నారు. పరకాల పట్టణ కేంద్రంలో బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మాన్యశ్రీ కాన్షీరాం 91వ జయంతి కార్యక్రమాన్ని పోచమ్మ గుడి నుండి బస్టాండ్ మీదుగా అంబేద్కర్ కూడలి వరకు పెద్ద ఎత్తున ర్యాలీగా వెళ్లి కాన్షీరాం చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు.పరకాల నియోజకవర్గ అధ్యక్షులు కాకి శరత్ చంద్ర ఆధ్వర్యంలో నిర్వహించినా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి శనిగరపు రాజు హాజరై మాట్లాడుతూ భారతదేశంలో అట్టడుగు వర్గాలకు బహుజన కులాలకు రాజ్యాధికారం రుచి చూపించి బహుజన కులాలు రాజ్యాధికారాన్ని సాధించుకోగలమని నిరూపించి బహుజన కులాలకు ఆత్మగౌరవాన్ని ఆత్మస్థైర్యాన్ని నింపిన గొప్ప రాజనీతిజ్ఞుడు కాన్షీరాం అని కొనియాడారు.భారతదేశ రాజకీయాలనుఒక కుదుపు కుదిపి బహుజన కులాల వైపు అగ్రకులాలు చూసే స్థాయికి తీసుకెళ్లిన రాజకీయ దురంధరుడు కాన్షీరాం అని,బహు జన కులాలకు రాజ్యాధికారాన్ని సాధించి అగ్రవర్ణ పార్టీల కంచుకోట ఉత్తరప్రదేశ్ లో బహుజన రాజ్యాన్ని నిర్మించి మనువాద నాయకుల గుండెల్లో నిద్రపోయిన బహుజన కులాల రాజ్యాధికార సాధకుడు కాన్షీరాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పసుల వినయ్ నియోజకవర్గ ఇన్చార్జ్ అమ్మ సాంబయ్య, కర్రె రమేష్, ముత్యాల నరేందర్, పసుల బిక్షపతి, దుర్గాప్రసాద్, మేకల విష్ణు, పసుల రాజు, నాగుల పవన్ కళ్యాణ్, మడికొండ రవళి, శనిగరపు అనిల్, మారపెల్లి హరీష్, రాహుల్, మనోజ్, ప్రభాస్ పాల్గొన్నారు.

## మాదిగలను నమ్మించి మోసం చేస్తున్న రేవంత్ రెడ్డి



**హన్మకొండ, తెలంగాణ ముచ్చట్లు :** ఎస్సీల వర్గీకరణకు అనుకూలంగా సుప్రీం కోర్టు ఆగస్టు 1న తీర్పు ఇచ్చిన నేపథ్యంలో తెలంగాణ అసెంబ్లీ సాక్షిగా వర్గీకరణ అమలుచేసి మాదిగలకు న్యాయం చేస్తామని అవసరమైతే ప్రత్యేకమైన ఆర్డినెన్స్ తీసుకు వచ్చి ఇదివరకు ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్ లలో వర్గీకరణ అమలు చేస్తామని మాదిగల నమ్మించి ఇప్పుడు మాట మార్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోసం చేస్తున్నాడని మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జాతీయ కార్యదర్శి కుమ్మరి రాజయ్య మాదిగ అన్నారు. ఈరోజు ఏకాశిల పార్క్ వద్ద ఎంఆర్పిఎస్ ఎంఎస్పి మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్ష 7వ రోజుకు చేరింది ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు గద్దల సుకుమార్ మాదిగ అధ్యక్ష వహించగా ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన కుమ్మరి రాజయ్య మాదిగ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి మాట నిలబెట్టుకొని మాదిగలకు న్యాయం చేయాలని కోరారు. మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మాదిగలు చేస్తున్న 30ఏళ్ల పోరాటం సుప్రీంకోర్టు తీర్పుతో విజయం సాధించిందని ఈ విజయం మాదిగలది మాదిగ అమరవీరులది మరియు నాయకత్వం వహించిన మందకృష్ణ మాదిగకు మాత్రమే ఈ విజయం వర్తిస్తుందని ఇందులో కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది ఏమీ లేదని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది కనుక తప్పని పరిస్థితులలో వర్గీకరణ అమలు చేస్తుందని అంతేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వల్లనే మాదిగ జాతి ఇన్ని సంవత్సరాలు మోసపోయిందని మాదిగలంతా మరిచిపోలేదని అన్నారు. ఈ దేశంలో ఎస్సీ వర్గీకరణ మీద చాలా కమిషన్లు వేసిందే కాంగ్రెస్ పార్టీ అని ఆ కమిషన్లలో వర్గీకరణ అమలు చేయాలని నివేదిక ఉన్నా కూడా అమలు చేయకుండా మాదిగలను మోసం చేసిందే కాంగ్రెస్ పార్టీ అని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీలో మల్లికార్జున్ కార్గే మొదలుకొని రేవంత్ రెడ్డి వరకు అయిష్టంగానే వర్గీకరణ చేయడానికి సిద్ధమయ్యారని వారికి వర్గీకరణ చెయ్యడం ఇష్టం లేదు కాబట్టే మాదిగలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లలో వాటా ఇవ్వకుండా రిజర్వేషన్లలో 2 శాతం వాటా తగ్గించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా ఇన్చార్జి మంద రాజు మాదిగ , ఎం.ఎస్.పి జిల్లా అధ్యక్షులు బండారి సురేందర్ మాదిగ ,మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు కొత్తూరి ప్రభాకర్ మాదిగ ,ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా కార్యదర్శులు తిప్పారపు మల్లేష్ మాదిగ , మంద స్వరాజ్ మాదిగ , జూపాక రాజు మాదిగ ,ఎమ్మార్పీఎస్ నాయకులు ఇనిగల రాజు మాదిగ , ఇనిగాల సతీష్ మాదిగ , సిద్దెంకి రాజు మాదిగ ,వస్కుల నాగరాజు మాదిగ , మంద బిక్షపతి మాదిగ , కుమ్మరి వెంకటస్వామి మాదిగ , పోలు శ్యామ్ ముదిరాజు జరిపోతుల బిక్షపతి మాదిగ మరియు తదితరులు పాల్గొన్నారు.

## యూజీసీ నూతన నిబంధనల ముసాయిదాను వెనక్కి తీసుకోవాలి




**హన్మకొండ, తెలంగాణ ముచ్చట్లు :** ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పీడీఎస్‌యూ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ ఎస్‌డిఎల్‌సిఈ జాఫర్ నిజాం సెమినార్ హాల్‌లో మతోన్మాద బిజెపి కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా తీసుకొచ్చిన యుజిసి నూతన నిబంధనల ముసాయిదాను వ్యతిరేకిస్తూ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య వక్తలుగా హాజరైన పీడీఎస్‌యూ జాతీయ నాయకులు పి.మహేష్ ,పూర్వ టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి భోగేశ్వరరావులు మాట్లాడుతూ యూనివర్సిటీలకు నిధులను సమకూర్చడానికి ఏర్పడిన యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) దాని పరిధిని దాటి నేడు నూతన నిబంధనల ముసాయిదాను విడుదల చేసిందని ఇది పూర్తిగా అప్రజాస్వామిక మన్నారు. కళాశాలలో, యూనివర్సిటీలలో అసిస్టెంట్, ప్రొఫెసర్, వైస్ చాన్సలర్ నియామకాల్లో నిబంధనలను సడలించారని, సెర్చ్ కమిటీల్లో రాష్ట్ర ప్రభుత్వ అధికారాలను కాలరాయడం ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధం అన్నారు. అధ్యాపక నియామకాలకు సంబంధించిన రిజర్వేషన్స్ పై ఎటువంటి స్పష్టత ఇవ్వలేదని వీటితో ఉన్నత విద్యను అభ్యసించి వెనుకబడిన సామాజిక వర్గాల వారు తీవ్రం గా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు.వీటి ద్వారా దేశంలో ఉన్న యూనివర్శిటీల్లో కేంద్ర ప్రభుత్వ రాజకీయ జోక్యాన్ని పెంచి విద్యను మరింత కార్పోరేటికరిం చడానికి, కాషాయకరించడానికి ఇవి తీసుకొస్తున్నారని మండిపడ్డారు. దీంతో విద్య పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు మరింత దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు. ముఖ్యంగా నూతన ముసాయిదా లో వైస్ ఛాన్స్ లర్ నియామకాల్లో కార్పొరేట్ కంపెనీల ప్రతినిధులను, ప్రైవేటు వ్యక్తులను, అనుభవం లేనివారిని వీసీలుగా నియమించే వెసులుబాటు కల్పించుకున్నారని దీని ద్వారా ఆర్ఎస్ఎస్, సంఘ్ పరివార్ కు చెందిన వారే ఇక నుండి వీసీ లుగా చలామణి అయితారని అన్నారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ పరీక్షలన్నీ సెంట్రలైజేషన్ చేసి దేశంలో ఉన్న ప్రతిష్టాత్మక యూనివర్సిటీలలో బిజెపి సంబంధించిన విద్యార్థులను పెద్ద ఎత్తున రిక్రూట్ చేశారన్నారు. కార్పొరేట్ నూతన జాతీయ విద్యా విధానం 2020 అమలులోకి వచ్చి అన్ని యూనివర్సిటీలలో కోర్స్ ఫీజులు, ఎగ్జామినేషన్ ఫీజులు భారీగా పెరిగాయి అన్నారు. తీవ్రమైన ఆర్థిక భారంతో విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శ్రీకాంత్, ఏఐడీఎస్ఓ నాయకులు , మధుసూదన్, బీసీ విద్యార్థి సంఘం నాయకులు నాగరాజు పూర్వ జిల్లా అధ్యక్షులు రాచర్ల బాలరాజు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధానకార్యదర్శి మర్రి మహేష్, కోశాధికారి పవన్, సభ్యులకు గణేష్, పండు, సంపత్ పాల్గొన్నారు.

## విద్యరంగానికి 30 శాతం నిధులు కేటాయించాలి

**హన్మకొండ,తెలంగాణ ముచ్చట్లు :** ఈనెల 19న ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్న 2025-2026 రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి అధిక ప్రాధాన్యత కల్పిస్తూ 30 శాతం నిధులు కేటాయించి, రాష్ట్రంలో గత కొన్ని ఏళ్లుగా పెండింగ్లో ఉన్నటువంటి 4000 కోట్ల పైచిలుకు ఫీజు రియంబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్ కొరకు ప్రత్యేక నిధులు కేటాయించాలని ఏ.ఐ.ఎస్.బి రాష్ట్ర కన్వీనర్ హకీమ్ నవీద్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ప్రవేశపెట్టిన బడ్జెట్లలో ప్రతిసారి విద్యారంగం నిర్లక్ష్యానికి గురైంది ఆయనే ఆవేదన వ్యక్తం చేశారు , కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలకు అనుగుణంగా విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి ప్రభుత్వ విద్య సంస్థలను , ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు , అదేవిధంగా గత కొన్ని సంవత్సరాలు నుండి రాష్ట్రంలో వేల కోట్ల రూపాయల ఫీజు రియంబర్స్మెంట్ పెండింగ్లో ఉందని దీనివల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులు గురవుతున్నారని కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం ఈ బడ్జెట్లో ఫీజు నెంబర్స్ స్కాలర్షిప్ కొరకు ప్రత్యేక నిధులు కేటాయించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

## అటవీ శాఖ నిధులు దుర్వినియోగమేనా

**భద్రాద్రి ప్రతినిధి, తెలంగాణ ముచ్చట్లు :** అశ్వాపురం మండల పరిధిలో గల మల్లెలమడుగు గ్రామంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ టిడిపి ప్రభుత్వం పరిపాలనలో (1997-98)లో అడవుల సంరక్షణ కోసం గ్రామాల్లో అటవీ వన సంరక్షణ సమితిలు ఏర్పాటు చేసి వారికోసం కమ్యూనిటీ హాలు ఏర్పాటు చేయడం జరిగింది కానీ అది ఇప్పుడు శిథిలావ్యవస్థకు చేరి కానరాని పరిస్థితిలో ఉన్నాయంటే అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుంది ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రభుత్వ నిధులతో వెచ్చించి నిర్మించిన వాటిని కాపాడాలని మండల ప్రజలు కోరుతున్నారు. మల్లెల మడుగు గ్రామంలో అప్పుడు అటవీశాఖ ఆధ్వర్యంలో వన సంరక్షణ సమితి తరపున గ్రామస్తులకు ఉపయోగపడే విధంగా కమ్యూనిటీ హాల్ను నిర్మించారు కానీ ఇప్పుడు కమ్యూనిటీ హాల్ చుట్టూ పిచ్చి మొక్కలతో కూడుకొని శిథిలా వ్యవస్థకు చేరుకోవటం గమనర్షం దాని చుట్టూ 1998-99 మధ్యలో టేకు చెట్లు నాటడం కూడా జరిగింది అవి కూడా కనుమరుగు కావడం అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతుంది. ఇప్పటికైనా అధికారులు కమ్యూనిటీ హాల్ కు రక్షణ చర్యలు చేపట్టి ప్రజలకు ఉపయోగపడేలా చేయాలన్నారు.

## ఉన్నత విద్యా మండలి వైస్‌చైర్మన్‌ని కలిసిన నాయకులు

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :** హైదరాబాద్ మాసబ్ ట్యాంక్‌లోని ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఇటిక్యాల పురుషోత్తంని సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది రాష్ట్ర అధ్యక్షుడు వేదాంత్ మౌర్య మాట్లాడుతూ రాష్ట్రంలో ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్తు విద్యార్థి దశలోనే పురుడు పోసుకుంటుందని ఆ విద్యార్థి దశలో ఉన్నటువంటి విద్యార్థుల సమస్యల పైన పోరాడుతూ ఎంతోమందికి ఏస్ఏస్ఎఫ్ అండగా ఉంటుందని తెలంగాణ విద్యా వ్యవస్థలో విద్యార్థులకు సంబంధించి పెండింగ్స్ స్కాలర్షిప్స్ పీస్ రియంబర్సమెంటు రాక విద్యార్థులు ఎంతో ఇబ్బందులు పడుతున్నారని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ మంత్రిని నియమించాలని అలాగే పెండింగ్ స్కాలర్షిప్లని ఫీజు రియంబర్స్మెంట్ లని రిలీజ్ చేయాలని కోరారు.

## గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

**బీబీనగర్,తెలంగాణ ముచ్చట్లు:**

మహాత్మా జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో 2025-26 విద్యా సంవత్సరానికి ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానించారు. 6, 7, 8, 9వ తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్లకు బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఇబీసీ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని బీబీనగర్ మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ బి. మాధవి తెలిపారు. ఇంగ్లీష్ మీడియం స్టేట్ సిలబస్ విధానంలో విద్యాబ్యాసం కొనసాగనున్న ఈ పాఠశాలల్లో ప్రవేశం కోసం 2025 ఏప్రిల్ 20న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగే ఈ పరీక్షకు అర్హులైన బాలబాలికలు హాజరుకావచ్చని పేర్కొన్నారు. 6వ తరగతి ప్రవేశానికి 2025 ఆగస్టు 31 నాటికి విద్యార్థి వయస్సు 10 సంవత్సరాలు పూర్తి అయి ఉండాలి. 12 సంవత్సరాలు మించకూడదు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు వయో పరిమితిలో రెండు సంవత్సరాల మినహాయింపు వర్తిస్తుందని తెలిపారు.దరఖాస్తు చేసే అభ్యర్థులు బోనఫైడ్ సర్టిఫికేట్, ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో, అభ్యర్థి సంతకం, ఫోన్ నంబర్, ఈమెయిల్ ఐడి, కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రాలను సమర్పించాల్సి ఉంటుందని వెల్లడించారు. దరఖాస్తుల స్వీకరణకు 2025 మార్చి 31 చివరి తేదీగా నిర్ణయించారని, ఆసక్తిగల విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

# లెదర్ పార్క్‌ను పునరుద్ధరించాలి: సీపీఎం



**స్టేషన్ ఘనపూర్,తెలంగాణముచ్చట్లు :** స్టేషన్ ఘన్పూర్ మండలం శివుని పెల్లి శివారులో నిర్మించిన లెదర్ పార్కును పునరుద్ధరించాలని సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో పరిశీలన చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి మునిగెల రమేష్ మాట్లాడుతూ 2003లో స్థానికంగా ఉన్న చర్మకారుల ఉపాధికై ఆనాటి మంత్రిగా ఉన్న ప్రస్తుత ఎమ్మెల్యే కడియం శ్రీహరి శంకుస్థాపన చేసి నిర్మించిన లెదర్ పార్కు నిరుపయోగంగా మారిందని అన్నారు రేపు (16-03-2025న) రోజున నియోజకవర్గ కేంద్రానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వస్తున్నందున లెదర్ పార్క్ పై స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు సుమారు 25 ఎకరాలలో నిర్మాణానికి తలపెట్టిన లెదర్ పార్కు నాడు మంత్రిగా ఉన్న ప్రస్తుత ఎమ్మెల్యే కడియం శ్రీహరి చేతిలో పైనే శంకుస్థాపన జరిగి నేడు నిరుపేగంగా ఉందని అన్నారు ఇది ఉపయోగంలోకి వస్తే ఈ ప్రాంత యువతకి ప్రత్యక్షంగా 2000 మందికి పరోక్షంగా 2000 మందికి ఉపాధి చూపిస్తుందని అన్నారు లెదర్ పార్కు పునరుద్ధరణపై స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి రేపు జరిగే సభలో స్పష్టమైన ప్రకటన చేయించాలని కోరారు నియోజకవర్గంలో ఎంతోమంది చదువుకున్న యువత నిరుద్యోగంతో ఇబ్బందులు పడుతున్నారని పరిశ్రమలు నెలకొల్పి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు నియోజకవర్గంలో పంటలు ఎండిపోయి రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని ఎండిపోయిన పంటలకు ఎకరాకు 50 వేలు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు అలాగే ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను (ఆరు గ్యారంటీలను) సీఎం రేవంత్ రెడ్డి పూర్తి స్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు లేకపోతే ప్రజల విశ్వాసం కోల్పోయి గత ప్రభుత్వాలకు పట్టిన పరిస్థితి ఈ ప్రభుత్వానికి వస్తుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు చిలుముల్ల భాస్కర్ మంద మహేందర్ మునిగే నరసింహులు కత్తుల రాజు పార్టీ ప్రజా సంఘాల నాయకులు దైద కుమార్ పోలాసు పద్మాకర్ శాతపురం రవి మర్రి సతీష్ కొలిపాక అశోక్ కవ్వకొల గణేష్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రేవూరిపై అసంతృప్తితో కాంగ్రెస్ నాయకులు ?

**పదేళ్లు కాంగ్రెస్ జెండా మోసిన ప్రాధాన్యత ఎక్కడ ?**

**ఆవేదన చెందుతున్న కొందరు నాయకులు**

**ఆత్మకూరు, తెలంగాణ ముచ్చట్లు :** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పార్టీ కోసం పదేళ్ళు కష్టపడ్డా నాయకులకు సముచిత స్థానం కల్పిస్తానని అప్పటి తెలంగాణ పిసిసి ఇప్పటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన విషయం తెలిసిందే అందులో భాగంగానే పరకాల నియోజకవర్గంలో శాసనసభ ఎన్నికల్లో కష్టపడ్డా నాయకులకు అధికారం వచ్చాక కాంగ్రెస్ పార్టీలో కనుమరుగువ్వడం పై మండల ప్రజలు జోరు చర్చలు జరుపుతున్నారు. దీనికి నిదర్శనమే పరకాల నియోజకవర్గంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఇటీవలే నిర్వహించిన సమావేశాల్లో కొందరు నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయి యూత్ నాయకులు హాజరు కాకపోవడమేనని పలువురు చెబుతున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక నియోజకవర్గంనుండి గ్రామా స్థాయి యూత్ నాయకుల వరకు సరైన గుర్తింపు లేకపోవడంతోనే కొందరు యూత్ నాయకులు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పై అసంతృప్తి తో ఉన్నట్టు తెలిసింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఎలాంటి పదవులు అనుభవించకుండా పార్టీ కోసం 10 సంవత్సరాలు ప్రత్యేక్షంగా పరోక్షంగా అలుపెరుగని కష్టం చేసి శాసనసభ ఏన్నికల్లో కీలక పాత్ర పోషించి పరకాల నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండాను ఎగరావేసిన యూత్ నాయకులకు రాబోయే రోజుల్లో పార్టీలో భవిష్తు ఉంటుందా అని కొందరు నిరాశలు చెందుతున్నట్టు తెలిసింది. అధికారంలోకి రావడం కోసం గ్రామం నుండి మొదలుకొని నియోజకవర్గం స్థాయి వరకు కష్టపడ్డా యూత్ నాయకులకు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఇకనైనా గుర్తింపు ఇచ్చేనా అని యూత్ నాయకులు చర్చించుకుంటున్నారు. పరకాల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష హొదాలో పదేండ్లు ఉన్నప్పుడు నియోజకవర్గంలో కనిపించని నాయకులకు ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ముఖ్య ప్రాధ్యానత ఇస్తున్నారని దానికి కారణం ఎమ్మెల్యే సామాజికవర్గానికి చెందినవారు కాబట్టే ముఖ్య ప్రాధాన్యత ఇస్తున్నారని ఇటీవలే కాలంలో అతనికి పదవి కూడా కట్టబెట్టడం జరిగిందని పదవికి నియోజకవర్గంలో ప్రతిపక్ష హొదాలో పార్టీ ఉనికి కాపాడిన కీలక నేత దూరంగా ఉన్నారని చర్చలు జరుగుతున్నాయి.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 14 నెలలు కావస్తున్నా పరకాల నియోజకవర్గంలోని మండల నాయకులకు, యూత్ నాయకులకు ఎమ్మెల్యే రేవూరి సరైన గుర్తింపు ఇవ్వడం లేదని కొందరు నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు గత పది సంవత్సరాలు ప్రతిపక్ష హొదాలో ఉండి బిఆర్ఎస్ పార్టీని గద్దె దించి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిన తరువాత



కాంగ్రెస్‌లోనే యూత్ నాయకులకు సరైన గుర్తింపు లేకపోవడం చర్చనీయాంశంగా మారింది కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలు ప్రజలకు చేరవేయడంలోకి ఉత్సాహం చూపడం లేదని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ నాయకులు ప్రశ్నించడమే మానేశారని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇటీవలే పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి గ్రామాల అభివృద్ధి కొరకు కాంగ్రెస్ పార్టీ నాయకులకు సిసి రోడ్డు పనులు అప్పగిస్తే నిధులు దుర్వినియోగ పరుస్తున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఆత్మకూరు మండల కేంద్రంలో స్మశాన వాటికకు సిసి రోడ్డు నీటి సదుపాయం కావాలని గతంలో గ్రామస్తులు ఎన్ని దరఖాస్తులు పెట్టిన సిసి రోడ్డు వేయకుండా ఓ ప్రవేటు పాఠశాలకు వెళ్లేందుకు ప్రభుత్వం నిధులతో సిసి రోడ్లు వేసి నిధులను దుర్వినియోగపరుస్తున్నారని గ్రామా అభివృద్ధి కొరకు కాంట్రాక్టు వర్కుల్లో కూడా కాంగ్రెస్ నాయకుల్లో వర్గ పోరు జరుగుతున్నట్టు విశ్వనీయ సమాచారం. ఇకనైనా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి కార్యకర్తలను, మండల యూత్ నాయకులను గుర్తించి త్వరలో సముచిత స్థానం కల్పించి గ్రామాల అభివృద్ధికి తోడ్పడి నిధులు దుర్వినియోగపరుస్తున్న నాయకుల పై చర్యలు తీసుకొవాలని లేనియాడాల పార్టీకి రాబోయే రోజుల్లో తీవ్ర నష్టం జరుగుతుందని కొందరు కాంగ్రెస్ నాయకులు చెబుతున్నారు.

# గౌరవెల్లి కాలువ పనులు పూర్తి చేయాలి



**చిల్పూర్, తెలంగాణముచ్చట్లు :** చిల్పూర్ సిపిఎం పార్టీ మండల కమీటి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని వెంకటేశ్వర్లపల్లె వద్ద తరిగొప్పుల రోడ్డు పైన రాస్తారోకో చేయడం జరిగింది అనంతరం చిల్పూర్ సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సాదం రమేష్ మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాలలో ఇంకో 20 రోజులు ఐతే వరి పంటలు రైతుల చేతికొచ్చే సమయంలో గత 15 రోజులుగా అన్ని కుంటలు చెరువులు అడగంటి పోయాయి. మండలంలో మల్లన్నగండి రిజర్వేయర్ ఎడమ కాలువ ద్వారా 4000 వేల ఎకరాలకు సాగునీరు అందించాలని 15 సంవత్సరాల క్రితమే రైతుల నుండి భూ సేకరణ చేసీ కొంతమంది రైతులకు నష్టపరిహారం ఇచ్చారు. కొంతమంది రైతులకు నష్టపరిహారం ఇవ్వలేదు కాలువ తవ్వకాలకు కాంట్రాక్ట్‌కు ఇచ్చినట్లే ఇచ్చి అప్పటి ప్రభుత్వం చేతులు దులుపుకుంది ఈరోజువరకు కూడ ప్రభుత్వాలు కాలువ మొఖం చూసిన పాపాన పోలేదన్నారు.

ఎడమ తుము ద్వారా సాగునీరు వదిలితే వాగుద్వారా మరియు కృష్ణజీగూడెం పాత చెరువు. పల్లగుట్ట చింతలచెరువు. ఊర చెరువుతో పాటు మూడు కుంటలు నిండుకుంటూ ఘనపూర్ రిజర్వేయర్ వరకు వెళ్లవచ్చు అని పై చెరువు కుంటల క్రింద తాటికొండ. కృష్ణాజిగూడెం. పల్లగుట్ట. కొత్తపల్లి గ్రామాలలోని రైతులకు సాగునీరు అందుతుందన్నారు. ధర్మసాగర్ రిజర్వేయర్ ద్వారా పైపు లైన్ ధ్వారా కూడ రైతుల పంటలకు సాగునీరు అందించే విషయంలో రైతులను వేరు చేసి పాలిస్తున్నారు. కొన్ని గ్రామాల రైతుల పంటలకు పైపు లైన్ ద్వారా పరిమీషన్ ఇచ్చారు. కొన్ని గ్రామాలలోని రైతులకు పరిమీషన్ ఇవ్వడానికి రాజకీయలు గ్రూప్ తగదాలు చేస్తున్నారన్నారు.

మండలంలో నుండి గౌరవెల్లి వరద కాలువ కోసం గత 16 సంవత్సరాల క్రింద కాలువలు తీసి కాలువ లోపల చుట్టూ సిసి కూడ చేసి వదిలేసిన పరిస్థితి ఉన్నది. ఈ కాలువల కింద నష్టపోయిన రైతులకు కోదోగొప్ప భూములు ఉంటే కాలువలు వస్తేనే అరుతడి పంటలు పండితే బ్రతుకుదాం అనుకున్న రైతుల నోట్లో మట్టి కొట్టినట్లు అయిందన్నారు. రైతులు ఇబ్బందులు పడుతుంటే ఎన్నికల ముందు హామీలిచ్చుడు ఎన్నికల తరువాత మరిచిపోతున్నారన్నారు. నియోజకవర్గంలోని రైతులకు ముఖ్యమంత్రి ఎండిపోయిన వరి పంటలకు ఎకరానికి 50 వేల రూపాయలు నష్టపరిహారం ప్రకటించాలన్నారు. లేకుంటే మండలంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి పర్యటనలు అడ్డుకుంటామన్నారు. ఈకార్యక్రమంలో ఆవుల ప్రభాకర్. సాదం శ్రీనివాస్. కన్నెబోయన రవి. సాదం పరమేష్. సాదం రామరాజు. నారబోయన బిక్షపతి. ఉరడి బుచ్చిరాజ్.సాదం రాజు. తదితరులు పాల్గొన్నారు.

# ఎకరానికి రూ.50 వేల నష్టపరిహారం అందించాలి



**పాలకుర్తి తెలంగాణ ముచ్చట్లు :** ఎండిన పంట పొలాలను సర్వే చేయించి ఎంత మంది రైతులు నష్టపోయారు అని గుర్తించి ఎకరానికి 50వేల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు శనివారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో సిపిఎం ఆధ్వర్యంలో నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం ఇవ్వాలని రాస్తారకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సమస్యలు పట్టించుకోవడం లేదన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతులు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటుంటే రాష్ట్ర ప్రభుత్వం రైతులకు బాగా సేవ చేస్తున్నామని కల్లబొల్లి మాటలతో కాలం వెళ్ళదిస్తుందన్నారు. పాలకుర్తి లో ఉన్న రిజర్వాయర్ గత ప్రభుత్వం నిధులు కేటాయించి పనులు ప్రారంభించిన నేడున్న ప్రభుత్వం పూర్తి చేయకపోవడం చెరువులు కుంటలు నింపకపోవడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారని. ప్రభుత్వాలు రైతుల పట్ల సవతి తల్లి ప్రేమ చూపెడుతుందని. రైతాంగాన్ని ఆదుకోవాలని ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. రైతులు కోట్లాది రూపాయలు అప్పులు తెచ్చి అధిక వడ్డీలు కడుతున్నారని.మార్చి నాటికి భూగర్భ జలాలు మరింత అడుగంటి పోయే ప్రమాదం ఉందని. దేవాదుల సామర్థ్యం పూర్తిస్థాయిలో వినియోగించుకోకపోవడం వల్ల రైతులకు శాపంగా మారింది అన్నారు.ప్రభుత్వం ముందస్తు ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోకపోవడం వల్లనే రైతుల పంటలు ఎండిపోతున్న ఈ దుస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతుల ఎండిపోయిన పంటలను సర్వే చేసి నష్టపరిహారం అందించాలని లేనియెడల రైతులను ఐక్యం చేసి ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు సోమసత్యం, మాసంపల్లి నాగయ్య, ఏదునూరి మదార్, బెల్లి సంపత్, వివిధ గ్రామాల నాయకులు పనికిరా భాస్కర్, నక్క రవి, సాయిలు, పి సాంబయ్య, కౌడగాని మల్లేష్, యాదనాల చిరంజీవి, మామిడాల సోమయ్య, సోమ నరసయ్య, లింగన్న పాల్గొన్నారు.

# 17,18 తేదీల్లో జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడి పర్యటన



**భద్రాద్రి ప్రతినిధి, తెలంగాణ ముచ్చట్లు :** జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ ఈనెల 17, 18 వ తేదీలలో సోమవారం, మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ, అశ్వరావుపేట మండలాల్లో పర్యటిస్తున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చేరుకొని, చంద్రుగొండ మండలంలోని సీతయిగూడెం ప్రాజెక్టు సందర్శించిన అనంతరం చంద్రుకుంట గ్రామంలోని గిరిజనులకు సంబంధించిన పోడు పట్టా భూములను పరిశీలించి గిరిజన రైతులతో సమావేశం అవుతారని, సాయంత్రం పెద్దవాగు ప్రాజెక్ట్ సందర్శించి, అశ్వరావుపేటలో రాత్రి బస చేస్తారని, మరుసటి రోజు 18వ తేదీ ఉదయం పండు వారి గూడెం, గాండ్లగూడెం, కావడి గుండాల గ్రామాలలోని వివిధ గిరిజన సంఘాల నాయకులతో సమావేశం అనంతరం గిరిజన సంక్షేమ శాఖ వసతిగృహాలు, ఆశ్రమ పాఠశాలలను సందర్శిస్తారని ఆయన ప్రకటనలో పేర్కొన్నారు. సంబంధిత తాసిల్దార్ లు, ఇరిగేషన్ అధికారులు, ఐటిడిఏ అధికారులు తప్పనిసరిగా ఈ పర్యటనలో పాల్గొని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుల పర్యటనను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# ఏఐ టెక్నాలజీ చాలా అవసరం: ఎంఈవో

**నర్సంపేట, తెలంగాణ ముచ్చట్లు :**



పిల్లల అభ్యసన సామ ర్థ్యాలు పెంచడానికి ఈ టెక్నాలజీ చాలా ఉపయోగపడుతుందని మండల విద్యాశాఖ అధికారి కొర్ర సారయ్య అన్నారు. మండలంలోని మహేశ్వరం గ్రామంలో గల జడ్పిహెచ్ఎస్ మహేశ్వరం పాఠశాలలో మూడవ,నాలుగవ,ఐదవ తరగతిలలో వెనుకబడిన విద్యార్థుల కోసం ఆర్టిఫీషియల్ ఇంటెలిజన్స్ (ఏఐ),ఏఎక్స్ఎల్ టెక్నాలజీతో కంప్యూటర్స్ ల్యాబ్‌ను మండల విద్యాశాఖ అధికారి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంప్యూటర్ పరిజ్ఞానం ప్రతీ ఒక్కరికి తెలిసి ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో లక్నేపల్లి కాంప్లెక్స్ హెచ్ఎం మాధురి, మహేశ్వరం ఉన్నత పాఠశాల హెచ్ఎం స్వరూప, పిఎస్ హెచ్ఎం సరితా బాయ్, ఉపాధ్యాయులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్‌లు భవాని, సౌజన్య, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఓయూ విద్యార్థులను అరెస్టు చేయడం సిగ్గుచేటు

**పరకాల తెలంగాణ ముచ్చట్లు :**




శాంతియుతంగా నిరసన చేపడుతున్న ఓయూ విద్యార్థులను పోలీసులు అరెస్టు చేయడం సిగ్గుచేటని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ మాదిగ అన్నారు.పరకాల పట్టణ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలను ఏకు శంకర్ మాదిగ ప్రారంభించారు. మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎస్సీ వర్గీకరణ చేపట్టకుండానే ఉద్యోగ ఫలితాలను విడుదల చేయడాన్ని వ్యతిరేకిస్తూ పరకాల మండల ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 6వ రోజుకు చేరుకున్నాయి. ప్రజాస్వామ్య బద్ధంగా మాదిగ విద్యార్థులు ఉస్మానియా యూనివర్సిటీలో ప్రభుత్వ నియామకాలు ఫలితాలను నిలిపివేయాలని దీక్ష చేస్తున్న విద్యార్థులను అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇప్పటికైనా ఉద్యోగ నియామకా ఫలితాలను నిలిపివేసి ఇచ్చిన మాటకు కట్టుబడి మాదిగలకు న్యాయం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు శనిగరపు మొగిలి శనగర రవి మాదిగ గంగారం శంకర్ మాదిగ శనగరం శ్రీకాంత్ మాదిగ బొట్ల జాన్ మాదిగ గంగారం నరేష్ మాదిగ శనిగరం నాగరాజ్ మాదిగ బొచ్చు ప్రశాంత్ మాదిగ కొయ్యడరాజేష్ మాదిగలు పాల్గొన్నారు.

# ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (కృత్రిమ మేధ)తో విద్య బోధనను కలెక్టర్ ప్రారంభం



**వరంగల్/చెన్నరావుపేట: తెలంగాణ ముచ్చట్లు :** ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ కృత్రిమ మేధను వినియోగిస్తూ సులభతరంగా విద్యార్థులకు విద్యాబోధన అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. శనివారం వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం జెల్లీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (కృత్రిమ మేధ)తో విద్య బోధనను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కంప్యూటర్‌లో చేస్తున్న తెలుగు, ఆంగ్లానికి సంబంధించిన ప్రమాణాలను పరిశీలించారు. గణితంలో సంఖ్యా భావాలు, కూడికలు, తీసివేతలు, గుణకారాలు బాగాహారాలు, తెలుగులో విద్యార్థులు చేస్తున్న ప్రమాణాలను కలెక్టర్ పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకునేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో ప్రభుత్వ పాఠశాలలో విద్య బోధన చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. అందులో భాగంగా పైలెట్ ప్రాజెక్టు కింద ఈరోజు వరంగల్ జిల్లా వ్యాప్తంగా 11 ప్రభుత్వ పాఠశాలలో ఏఐ సహకారంతో వర్చువల్ రియాల్టీ విధానములో పాఠాలు చెప్పేలా ప్రారంభించుకున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 3 నుండి 5 తరగతి విద్యార్థులకు కనీస విద్య ప్ర మాణాలు, అభ్యాసన సామర్థ్యాలను పెంచే లక్ష్యంగా ఏఐ ద్వారా బోధిస్తున్నట్లు తెలిపారు. దీనిపై ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులకు శిక్షణ కూడా ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పటికే ఆరు జిల్లాల్లో పైలెట్ ప్రాజెక్టుగా కార్యక్రమాన్ని ప్రారంభించగా అక్కడ మంచి ఫలితాలు ఇచ్చినందున రాష్ట్రంలోని మిగతా జిల్లాలతో పాటు వరంగల్ జిల్లాలో కూడా ఈరోజు నుండి అమలు చేస్తున్నట్లు తెలిపారు.

**10వ తరగతిలో పదికి పది జీపీఏ సాధిస్తే దావత్ ఇస్తా: కలెక్టర్**

పదవ తరగతి ప్రీ ఫైనల్ పరీక్షలు రాస్తున్న విద్యార్థుల పరీక్షల కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి విద్యార్థులను ప్రోత్సహించి, పదవ తరగతిలో పదికి పది జీపీఏ సాధిస్తే దావత్ ఇస్తానని తెలిపారు. మధ్యాహ్న భోజనం పథ కం కింద విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు. మెనూ ప్రకారం రుచిక రమైన నాణ్యమైన భోజనం అందించాలన్నారు. స్టోర్ రూమ్‌లో సరుకులను బియ్యాన్ని పరిశీ లించి సక్రమంగా నిర్వహించుటకు తగు సూచ నలు చేశారు. అనంతరం ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్న అంగన్వాడి కేంద్రా న్ని కలెక్టర్ సందర్శించి అంగన్వాడి కేంద్రంలో ఎంతమంది పిల్లలు ఉన్నారని తెలుసుకొని మధ్యాహ్నం అందించిన భోజనాన్ని, అందిస్తున్న ఆరోగ్య పాల ప్యాకేట్ గడువు తేదీలను పరిశీలించి తాజావి ఎప్పటికవుడు అందించాలన్నారు. అంగన్వాడి కేంద్ర భవనానికి పెయింటింగ్ వేయకపోవడం, నిర్వహణ అస్తవ్యస్తంగా ఉండడం పట్ల అసహనం వ్యక్తం చేస్తూ భవనంలోని కిటికీలకు వెంటనే మెష్‌లు ఏర్పాటు చేయాలని, నిర్వహణ సక్రమంగా చేస్తూ మూడు రోజుల్లో నివేదిక సమర్పించాలని అంగన్వాడి సూపర్వైజర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్, అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ సృజన్ తేజ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.





## ఈవీఎం గోదాములను తనిఖీ చేసిన కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

**వరంగల్, తెలంగాణ ముచ్చట్లు :**

వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లోని జిల్లా వేర్ హౌజ్ గోదాములలో భద్రపర్చిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల ( ఈవీఎంల)ను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఆదనవు కలెక్టర్ సంధ్యారాణితో కలసి శనివారం అధికారులు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులోని ఈవీఎం గోదాములను కలెక్టర్ పరిశీలించారు. ఈవీ ఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాంలకు సంబంధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ గురించిన వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలో తహసీల్దార్ ఇక్బాల్, ఎన్నికల నాయబ్ తహసీల్దార్ రంజిత్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు టిడిపి నుండి శ్యామ్ సుందర్, ఏఐఎంఐఎం నుండి ఫైజోద్దీన్, బిజెపి హరి శంకర్, పాల్గొన్నారు.

# ఆరోగ్య శాఖ మంత్రికి వినతి అందజేత

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు :**

తెలంగాణ గవర్నమెంట్ ఫార్మసిస్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మర్రి చెన్నారెడ్డి భవన్,జూబ్లీహిల్స్, హైదరాబాద్‌లో ఇటీవల జరిగిన వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారుల సమీక్షా సమావేశంలో రాష్ట్ర ప్రెసిడెంట్ బత్తిని సుదర్శన్ గౌడ్, స్టేట్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ కంద కట్ల శరత్ బాబు, స్టేట్ అసోసియేట్ ప్రెసిడెంట్ జాలిగామ అశోక్, స్టేట్ ట్రెజరర్ యాదయ్య, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీధర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు ఉప్పు భాస్కర్ రావు, ప్రకాష్ రావు, అవినాష్, ప్రేమ్ సాగర్,ఫార్మసీ సూపర్ వైజర్స్, జిల్లా ఫార్మసీ స్టోర్స్ ఇంచార్జి ఫార్మసిస్ట్స్ కూడా పాల్గొన్నారు. ఈ సమావేశంలో స్టేట్ ప్రెసిడెంట్ బత్తిని సుదర్శన్ గౌడ్ ఫార్మసిస్ట్స్ ఎదుర్కొంటున్న పలు సమస్యలు మంత్రికి బహిరంముగా నే సమావేశంలో వివరిస్తూ గత 35సం. లుగా ఫార్మసిస్ట్‌లు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలు పరిష్కారం చేయాలని, ఫార్మసిస్ట్స్ యొక్క సమస్యలు మీద పూర్తి స్థాయి నివేదికను స్టేజి మీద అందరి సమక్షంలో స్వయంగా మంత్రికి ఇవ్వడం జరిగిందని ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రములోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, అర్బన్ ప్రైమరి హెల్త్ సెంటర్స్ లలో ఫార్మసిస్ట్‌లు విపరీతమైన పనిభారం తో విధులు నిర్వహిస్తున్నారని..

పని భారం తగ్గాలంటే ఈ – ఔషది కి బదులు ఖచ్చితంగా ఎలక్ట్రానిక్ హెల్త్ మేనేజమెంట్ సిస్టమ్ అమలు చేసి నట్లు అయితే పేషంట్ యొక్క ఆరోగ్య వివరాలు, అతడు వాడుచున్న మందులు వివరాల పూర్తి సమా చారం ఆన్‌లైన్‌లో ఉంటుందని దేశంలోని ఏ హాస్పిటల్‌కూ పేషంట్ వెళ్లినా అతడి ఐ.డి నెంబర్‌తో రోగి పూర్తి వివరాలు తెలియడం వల్ల డాక్టర్స్ పేషంట్ల కూ వైద్యం చేయుటకు సులువుగా ఉంటుందని తెలిపారు. అలాగే ప్రతీ పిహెచ్‌సి కి డాటా ఎంట్రీ ఆపరేటర్ అవసరం ఉందని గత 10సం. లుగా అధికారులను, మంత్రులను కలిసి రీప్రజెంటేషన్స్ ఇచ్చినా ఫలితం లేకుండా పోయిందని కనీసం ఈ ప్రభుత్వంలో నైనా మీరు మా భాదలు అర్ధం చేసుకుని అదనపు ఫార్మసిస్ట్,డాటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టులు దాదాపు (885) శాంక్షన్ చేయాలని,ఫార్మసీ ఆక్ట్ 1948,సెక్షన్ 48 ప్రకారం ఫార్మసీ చట్టాలను అమలు చేసి మందులు ఉన్న ప్రతీ చోట ఫార్మసిస్ట్ పోస్టు శాంక్షన్ చేయాలి అని విన్నవించగా మంత్రి గారు మా సమస్యలు అర్ధం చేసుకుని డాటా ఎంట్రీ పోస్ట్స్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందని. ఏప్రిల్ మొదటి వారం నుండి అమలు చేస్తామని చెప్పడం జరిగిందని చెప్పారు. మంత్రి తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ టీజిపిఏ సెంట్రల్ కమిటీ ద్వారా మంత్రికి కృతజ్ఞతలు తెలియజేయుచున్నామన్నారు.

–అలాగే ఫార్మసీ ఆఫీసర్ ఫైల్ మీద కూడా మంత్రి సంతకం చేసి జీ.ఓ కొరకు సంబంధిత శాఖకు పంపించినారని,తొందరలోనే ఫార్మసీ ఆఫీసర్ జి.ఓ వస్తుందని చెప్పారు. పిహెచ్‌సిలలో విపరీతంగా పనిభారం ఉన్నందున అదనపు ఫార్మసిస్ట్ పోస్టు కూడా త్వరలోనే మంత్రి శాంక్షన్ చేస్తా రనే నమ్మకం ఉందిని, అలాగే త్వరలోనే ఫార్మసిస్ట్‌లకు పిఆర్‌సిలో మంచి వేతనాలు వస్తాయని ఆశిస్తూ ఉన్నామని, ఫార్మసిస్ట్స్ అందరికి వారి సర్వీస్ లో కనీసం మూడు ప్రమోషన్స్ రావడానికి ప్రయత్నం చేయు చున్నామన్నారు.

– కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్, ఇతర ఏజెన్సీల ద్వారా పని చేస్తున్న ఫార్మసిస్ట్స్ అందరినీ డాక్టర్స్ మాదిరిగా రెగ్యులర్ చేయాలని మంత్రి కి రీప్రజెంటేషన్ ఇవ్వడం జరిగిందని, సుప్రీం కోర్ట్ ఆదేశాల ప్రకారం అయినా సమా న పనికి సమాన వేతనాలు ఇవ్వాలని కోరినామని,.త్వరలో మంత్రిని స్వయంగా కలిసి సానుకూల నిర్ణయం రావడానికి మాట్లాడటం జరుగుతుందనారు.

– ఫార్మసిస్ట్స్ ఎదుర్కొంటున్న మిగితా అన్ని సమస్యలు పరిష్కారం కొరకు ప్రభుత్వం తో చర్చించి అన్ని సమస్యలు పరిష్కారం చేయుటకు కృషి చేయడం జరుగుతుందని రాష్ట్ర అధ్యక్షులు బత్తిని సుదర్శన్ గౌడ్ తెలిపారు.



## అన్నపై తమ్ముడు కత్తితో దాడి

**ఆత్మకూర్, తెలంగాణ ముచ్చట్లు :**

వ్యవసాయ భూమి ఇంటిని పంపక విషయములో అన్నాతమ్ముల మధ్య మాట మాట పెరిగి అన్న పై తమ్ముడు కత్తితో దాడి చేయడంతో తీవ్ర గాయాలు ఆసుపత్రి పాలయ్యారు. శనివారం ఆత్మకూరు సీఐ సంతోష్ తెలిపి వివరాలు ఇలా ఉన్నాయి.. ఆత్మకూరు మండలం కామారం గ్రామానికి చెందిన గోల్కొండ సాంబయ్య గోల్కొండ కుమార్ స్వామి ఇద్దరు అన్నదమ్ముల మధ్య తల్లిదండ్రుల ఆస్తుల పంపక విషయంలో జరిగిన విషయములో శుక్రవారం సాయంత్రం అన్న గోల్కొండ సాంబయ్య పై తమ్ముడు గోల్కొండ కుమారస్వామి కత్తితో దాడి చేసి పొడవడంతో తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజిఎం తరలించగా ప్రాణాపాస్థితిలో కొట్టుమిట్టాడుతున్నట్లు సాంబయ్య బంధువులు తెలిపారు. సాంబయ్య భార్య లలిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ తెలిపారు

# పంచాయతీ ఎన్నికల్లో వికలాంగులకు రిజర్వేషన్ కల్పించాలి

**వికారాబాద్,బుక్కపట్నం, తెలంగాణ ముచ్చట్లు :**

ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లోనే పంచాయతీ ఎన్నికల్లో వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందుకు రావాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ డిమాండ్ చేశారు. శనివారం పంచాయతీ ఎన్నికల్లో వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని రాష్ట్రంలో నూతన పింఛన్లు మంజూరు చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా వికలాంగులు ఎదుర్కొంటున్న పలు ప్రధాన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సంఘం దోమ మండల అధ్యక్షులు చుక్కయ్య ఆధ్వర్యంలో సంఘం జిల్లా అధ్యక్షుడు పోతరాజు అధ్యక్షతన నిర్వహించిన దోమ ఎంపీడీవో కార్యాలయ ముట్టడి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ ముట్టడి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సమయంలో తమ పార్టీ అధికారంలోకి వస్తే అదే నెల నుంచి వికలాంగుల పింఛను 6000 పెంచుతామని ఆర్టీసీలో వికలాంగులకు ఉచిత రవాణా సౌకర్యం కల్పిస్తామని రాజస్థాన్ చతిస్గడ్ రాష్ట్రాల్లో తమ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పంచాయతీ ఎన్నికల్లో వికలాంగులకు రిజర్వేషన్ కల్పించిన మాదిరిగానే తెలంగాణ పంచాయతీ ఎన్నికల్లో వికలాంగులకు ప్రత్యేక రిజర్వేషన్ కల్పిస్తామని అనేక హామీలు ఇచ్చి వికలాంగుల ఓట్లను కొల్లగొట్టి ముఖ్యమంత్రిగా గద్దనెక్కిన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా తన 14 నెలల పాలనలో వికలాంగులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా వికలాంగుల సమాజాన్ని మోసం చేస్తున్న తీరు దురదృష్టకరమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికైనా తన తీరు మార్చుకొని అసెంబ్లీ ఎన్నికల సమయంలో వికలాంగులకు ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చేందుకు ముందుకు రావాలని ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగబోయే పంచాయతీ ఎన్నికలు వికలాంగులకు ప్రత్యేక రాజకీయ రిజర్వేషన్ కల్పించడంతోపాటు రాష్ట్రంలో చాలీచాలని పింఛన్లతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న వికలాంగుల పెన్షన్ తక్షణమే 6000 కు పెంచడంతోపాటు రాష్ట్రంలో నూతన పింఛన్ కోసం ఎదురుచూస్తున్న వృద్ధులకు వితంతువులకు వికలాంగులకు బీడీ కార్మికులకు గీతా కార్మికులకు వెంటనే నూతన పింఛన్లు విడుదల చేయాలని రాష్ట్రంలో వికలాంగుల అందరికీ వెంటనే ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్లాగ్ ఉద్యోగాలను భర్తీ చేయాలని వికలాంగుల సంక్షేమ శాఖను మహిళా శిశు సంక్షేమ శాఖ నుంచి వేరుచేసి ప్రత్యేక శాఖగా గుర్తించి ప్రత్యేక బడ్జెట్‌ను ప్రవేశపెట్టాలని లేకుంటే భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సంఘం దోమ మండల అధ్యక్షులు చుక్కయ్య అధ్యక్షతన జరిగిన ఈ ముట్టడి కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు పోతురాజు సుధీర్ సంఘం పరిగి మండల అధ్యక్షులు చంద్రయ్య సంఘం దోమ మండలం మీడియా కన్వీనర్ టంకరి మహేష్ సంఘం దోమ మండలం ప్రధాన కార్యదర్శి బోయిని వెంకటయ్య పరిగి మండల ఉపాధ్యక్షులు నారాయణ కిష్టమ్మ తదితరులు పాల్గొన్నారు

## ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా మార్చాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయం

**బుక్కపట్నం, తెలంగాణ ముచ్చట్లు :**

రాష్ట్రాన్ని ఆరోగ్యంద్రప్రదేశ్‌గా మార్చాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయమని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. బుక్కపట్నం మండలం పాముదుర్తి లో రూ.1కోటి 79 లక్షలతో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రారంభించారు. పాము దుర్తి కి విచ్చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డికి గ్రామస్తులు అపూర్వ స్వాగతం పలికి పూలవర్షం కురిపించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆరోగ్యశ్రీ ద్వారా నాణ్యమైన వైద్యం ఆంధ్రప్రదేశ్లో ప్రజలకు అందించేలా చర్యలు తీసుకున్నారని పేర్కొన్నారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు మెరుగైన వైద్యం అందిస్తూ వారికి ఉచితంగా ఆయా జబ్బులకు సరిపడే మెడిసిన్ కూడా ప్రభుత్వం అందిస్తోందని తెలిపారు. గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వంలో పేదలకు కనీసం వైద్యం కూడా సక్రమంగా అందలేదని అన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు ఉచితంగా అందించే వైద్యం కూడా ప్రజలు నోచుకోలేక పోయారని,ఇందుకు కారణం అప్పటి ప్రభుత్వం కార్పొరేట్ ఆసుపత్రులకు ఆరోగ్యశ్రీ డబ్బులు ఇవ్వకపోవడమే అన్నారు. వైసిపి ప్రభుత్వ నిర్వాహకం వల్ల రాష్ట్రంలో వైద్య ఆరోగ్యశాఖ పడక వేసిందని ,దీంతో పేద ప్రజలు వైద్య సేవల కోసం ప్రవేట్ ఆసుపత్రులను ఆశ్రయించి అప్పులపాలైయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కూటమి ప్రభుత్వం లో వైద్య ఆరోగ్యశాఖ కు పెద్ద పీట వేసి ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, గత వైసిపి పాలనలో ఆరోగ్య రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేశారని పేర్కొన్నారు.


## భారీగా పెరిగిన భూముల రేట్లు

**వరంగల్, తెలంగాణ ముచ్చట్లు :**

వరంగల్ జిల్లా మామునూరులో విమానాశ్రయం అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ విషయమై కేంద్ర పౌర విమాన యాన మంత్రి రామ్మోహన్ నాయుడు తన అధికారిక ఉత్తర్వులు జారీ చేసినట్లు ప్రకటించారు. మామునూరు విమానాశ్రయం అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం, పౌర విమానయాన శాఖలు, అలాగే జీఎంఆర్ సంస్థ మధ్య ఎన్నో చర్చలు జరిగాయి. ముందుగా శంషాబాద్ విమానాశ్రయం నుంచి 150 కిలోమీటర్ల పరిధిలో మరో విమానాశ్రయం నిర్మించకూడదని జీఎంఆర్ సంస్థతో ఒప్పందం ఉన్నప్పటికీ.. కేంద్రం, రాష్ట్రం జీఎంఆర్ సంస్థను ఒప్పించి మామునూరులో విమానాశ్రయ నిర్మాణం చేపట్టేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ నిర్ణయంతో పాటు.. మామునూరు నుంచి వర్ధన్నపేట, ఐనవోలు మండలాల వరకు.. అలాగే కాజీపేట మండలంలోని ఉర్సుగుట్ట నుంచి భట్టుపల్లి ప్రాంతం వరకు రియల్ ఎస్టేట్ కార్యకలాపాలు మరింత గణనీయంగా పెరిగాయి. ప్రభుత్వ గ్రీన్ సిగ్నల్, భూ సేకరణ ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో భూముల ధరలు అనూహ్యంగా పెరిగాయి. ముఖ్యంగా.. మామునూరు ప్రధాన రహదారికి అనుసంధానమయ్యే ప్రాంతాల్లో భూముల ధరలు గజానికి రూ.10,000 నుంచి రూ.11,000 మధ్య ఉంటే, ప్రస్తుతం ఆ ధరలు గజానికి రూ.22, 000 నుంచి రూ.25,000 దాకా పెరిగాయి. వరంగల్ నుంచి ఖమ్మం వెళ్లే ప్రాంతంలో ఎకరం భూమి దాదాపు రూ.2 కోట్ల నుంచి రూ.3 కోట్ల మధ్య పలుకుతుండటం గమనార్హం. మామునూరు విమానాశ్రయం నిర్మాణంతో పాటు.. ఈ ప్రాంతంలో భవిష్యత్‌లో భూసేకరణ కార్యక్రమాలు కూడా వ్యాపార ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తున్నాయి. అయితే.. గత మూడు నెలలుగా రాష్ట్ర ప్రభుత్వం భూ సేకరణ కోసం నోటిఫికేషన్లు జారీ చేసి.. రూ.205 కోట్ల కేటాయింపులు చేసిన తర్వాత.. ఈ ప్రాంతం రియల్ ఎస్టేట్ మార్కెట్ మరింత వేగంగా అభివృద్ధి చెందినట్లు పలు రిపోర్టులు చెబుతున్నాయి. మామునూరు విమానాశ్రయ చరిత్రను మాట్లాడితే.. 1930లో నిజాం హయాంలో నిర్మించబడిన ఈ విమానాశ్రయం.. వివిధ కారణాలతో 1980లో మూతపడింది. నిజాం కాలంలో 1,875 ఎకరాలు కేటాయించిన ఈ భూములలో.. తాజాగా 253 ఎకరాలు అదనంగా అవసరమవుతుందని, ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం జరిగింది.

# ఫ్యాన్స్‌కి కిక్ ఎక్కించే న్యూస్.. !

**తెలంగాణ ముచ్చట్లు, సినిమా న్యూస్ :**
మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటించిన ఆర్‌ఆర్‌ఆర్ సినిమా ఎంత పెద్ద విజయం సాధించిందో తెలిసిందే. ఈ సినిమాతో రామ్ చరణ్ పాన్ ఇండియా స్టార్‌గా గుర్తింపు తెచ్చుకున్నారు. ఆర్‌ఆర్‌ఆర్ తర్వాత రామ్ చరణ్ గేమ్ ఛేంజర్ చిత్రం చేయగా, ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టింది. గేమ్ ఛేంజర్ సినిమాతో రామ్ చరణ్ స్థాయి మరింత పెరుగుతుందని అందరు అనుకుంటున్న సమయంలో గేమ్ ఛేంజర్‌తో పెద్ద డిజాస్టర్ అందుకున్నాడు రామ్ చరణ్. ఈ సినిమా ఫ్లాప్‌తో మెగా ఫ్యాన్స్ కూడా కాస్త నిరాశలో ఉన్నారు. నెక్ట్స్ సినిమా హిట్ అవ్వకుంటే చరణ్ ఖాతాలో హ్యాట్రిక్ ఫ్లాప్ రికార్డ్ చేరినట్టే. ట్రిపుల్ ఆర్ సినిమా సమయంలో ఆచార్య తెరకెక్కి ప్రేక్షకుల ముందు దారుణమైన ఫ్లాప్‌గా నిలిచింది. వరుస ఫ్లాపులతో చరణ్ కాస్త నిరాశలో ఉండగా, ఇప్పుడు ఉప్పెన దర్శకుడు బుచ్చిబాబుతో కలిసి చేస్తున్న భారీ ప్రాజెక్ట్‌తో మంచి హిట్ కొట్టాలని అనుకుంటున్నాడు. ఈ చిత్రం రూరల్ బ్యాగ్రౌండ్ స్టోరీతో రూపొందుతుండగా, ఇందులో రామ్ చరణ్ స్పోర్ట్స్ మెన్ (క్రికెట ర్)గా కనిపిస్తారట. ఇందులో ఎంత నిజం ఉందనేది తెలియదు. ఇక ఈ సినిమాకు సంబంధించి తాజాగా మరో అప్ డేట్ బయటకు వచ్చింది. ఈ మూవీలో రామ్ చరణ్‌తో పాటు స్టార్ క్రికెటర్ ఎంఎస్ ధోని కూడా ముఖ్యమైన పాత్రలో కనిపించబోతున్నాడని టాక్. రామ్ చరణ్ క్రికెటర్ పాత్ర పోషిస్తుండగా.. ధోని రామ్ చరణ్‌కు ట్రైయినర్‌గా కనిపించే అవకాశం ఉన్నట్టు వార్తలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే ధోని ఫిల్మ్ ఇండస్ట్రీలో ఉండగా, ఆయన నిర్మాతగా కొనసాగుతున్నారు. అయితే రామ్ చరణ్ సినిమాలో నిజంగా ధోని నటిస్తే.. ఈ సినిమాకు పాన్ ఇండియా రేంజ్‌లో ప్రమోషన్ దక్కడం ఖాయం. ఒకవైపు చరణ్‌కి పాన్ ఇండియా రేంజ్‌లో పాపులారిటీ ఉండగా, మరోవైపు ధోనికి ఇంటర్నేషనల్ స్థాయిలో క్రేజ్ ఉంది. దీంతో సినిమా ఓ రేంజ్‌లో బిజినెస్ జరుపుకోవడం ఖాయంగా కనిపిస్తుంది. ఇక రామ్ చరణ్ సినిమా కోసం భారీగా ప్లాన్ చేస్తున్నాడు బుచ్చిబాబు. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈసినిమాలో బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. అంతే కాదు ఆస్కార్ అవార్డ్ గ్రహీత ఏఆర్ రెహమాన్ ఈ మూవీకి మ్యూజిక్ అందిస్తుండగా, వచ్చే ఏడాది సంక్రాంతి కానుకుగా ఈసినిమా రిలీజ్ చేసే అవకాశం కనిపిస్తోంది.



# రేసింగ్ ట్రాక్‌పై నాగ చైతన్య,శోభిత క్యూట్ లుక్స్..



**తెలంగాణ ముచ్చట్లు, సినిమా న్యూస్ :**
ప్రస్తుతం టాలీవుడ్ క్యూట్ కపుల్స్‌లో నాగ చైతన్య, శోభిత జంట ఒకటి. సమంత నుండి విడిపోయాక నాగచైతన్య కొన్ని నెలల పాటు శోభితతో ప్రేమాయణం నడిపి గత ఏడాది వివాహం చేసుకున్నాడు. ఇక పెళ్ళైనప్పటి నుండి వీరిద్దరు చాలా సరదాగా గడుపుతున్నారు. సోషల్ మీడియాలో యాక్టీవ్ రోల్ పోషించే శోభిత ఎప్పటికప్పుడు వాటికి సంబంధిచిన ఫోటోస్ షేర్ చేయడంతో వైరల్ అయ్యాయి. ఈ జంట ఆమ్‌స్టర్‌డామ్ , మెక్సికోలలో వీధి వీధి తిరుగుతూ సరదాగా ఎంజాయ్ చేశారు. ఉదయం బ్రేక్ ఫాస్ట్ నుండి సాయంత్రం వరకు ఎలా గడిపారో ఫోటోల ద్వారా తన అభిమానులకు తెలియజేసింది. అయితే తాజాగా ఈ జంట రేసింగ్ ట్రాక్‌పై సందడి చేసింది. తండేల్ సక్సెస్ తర్వాత నాగచైతన్య, శోభిత దంపతులు హాలిడే ట్రిప్ ఎంజాయ్ చేస్తుండగా, ఈ క్రమంలోనే కార్ రేసింగ్ ట్రాక్ వద్ద తమ డేను సరదాగా గడిపారు. చై, శోభిత కలిసి రేసింగ్ ట్రాక్‌లో గడిపిన క్షణాలను శోభిత సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. కాగా, చైతన్యకి రేసింగ్ అంటే చాలా ఇష్టం . అందుకే శోభితను సైతం అక్కడకు తీసుకెళ్లారు. ఆమెతో సరాదాగా రేసింగ్ కారు నడిపారు. అంతే కాదండోయ్.. నాగ చైతన్య తనకు ఇష్టమైన రేసింగ్ కారులో శోభితను కూర్చోబెట్టి ఫోటోలు దిగగా, ఇవి నెటిజన్స్‌ని ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఇక ఇటీవలే ఈ కపుల్ యూరప్ ట్రిప్ ఎంజాయ్ చేశారు. తేదాది డిసెంబర్ 4న హైదరాబాద్ అన్నపూర్ణ స్టూడియోలో శోభిత మెడలో మూడు ముళ్లు వేశాడు నాగ చైతన్య. ఓ ఇంటర్వ్యూలో ఆమెతో జీవితాన్ని పంచుకోవడం చాలా ఆనందంగా ఉందని.. తనతో అన్ని విషయాలు పంచుకుంటానని, ఎప్పుడైనా కన్‌ఫ్యూజ్ అయితే ఆమె సలహా తీసుకుంటానని నాగచైతన్య స్పష్టం చేశారు. తండేల్ సక్సెస్ జోష్‌లో ఉన్న నాగచైతన్య ఇప్పుడు చాలా జోష్‌తో కనిపిస్తున్నారు. భార్య శోభితని తీసుకొని పలు ప్రాంతాలకి తిరుగుతున్నాడు. ఈ కొత్త జంట ను ఇలా చూసి అక్కినేని ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. క్యూట్ కపుల్ ఎంజాయ్ చేయండి అంటూ కామెంట్లు చేస్తున్నారు.

# డాడీ ప్లేస్ భర్తీ చేయబోతున్న స్టార్ డాటర్

**తెలంగాణ ముచ్చట్లు, సినిమా న్యూస్ :**
పాలిటిక్స్, బిజినెస్ తర్వాత వారసులు ఎక్కువగా ఉండేది సినిమా రంగంలోనే! అయితే ఈ మూడు చోట్ల కూడా కఠోర శ్రమ చేసే వారే విజయపథంలోకి అడుగుపెడతారు. కన్నడ స్టార్ హీరో కిచ్చా సుదీప్ డాటర్ కూడా ఇప్పుడు తండ్రి అడుగు జాడల్లో సినిమా రంగంలోకి అడుగు పెట్టబోతోంది. చిత్రం ఏమంటే... ఇటీవలే సుదీప్ తన తాజా చిత్రం ప్రమోషన్స్ టైమ్‌లో 'తాను సినిమా రంగం నుండి వైదొలుగుతాన'ని చెప్పాడు. మరీ ముఖ్యంగా నటనకు స్వస్తి చెబుతానన్నాడు. అతను నటించిన 'మ్యాక్స్' సినిమా ప్రమోషన్స్‌లో సుదీప్ ఈ మాట చెప్పాడు. నిజానికి తాను అలసిపోలేదని, కానీ ఏదో ఒక రోజు రిటైర్మెంట్ ప్రకటించాల్సిందే కదా! అంటూ మాట్లాడాడు. అయితే అతని విరమణ వార్త వైరల్ అయిన నేపథ్యంలో సుదీప్ తన నిర్ణయాన్ని మార్చుకోవచ్చని కొందరు సన్నిహితులు చెబుతున్నారు. సుదీప్ యధాలాపంగా అన్న ఆ మాటలను మరీ అంత సీరియస్‌గా తీసుకోనక్కర్లేదని, అతనికి ఏమంత వయసు మీద పడలేదని అభిమానులూ అభిప్రాయ పడుతున్నారు. ఇదిలా ఉంటే... సుదీప్ ను రీప్లేస్ చేసే పని అతని కూతురు సాన్వీ చేయబోతోంది. నిజానికి సాన్వీకి తాను 'సుదీప్ డాటర్' అనే ట్యాగ్ లైన్ వేసుకోవడం ఇష్టం ఉండదు.

తనకంటూ ఓ గుర్తింపు లభించాలని, తన వ్యక్తిగత ప్రతిభను జనాలు గుర్తించాలని కోరిక. ఆ ఉద్దేశ్యంతోనే కొన్ని నెలల పాటు హైదరాబాద్ లోనే ఫిల్మ్ మేకింగ్ అండ్ యాక్టింగ్ కు సంబంధించిన వర్క్ షాప్ లోనూ పాల్గొన్నదట. సాన్వీకి కేవలం నటిగా మారాలనో, హీరోయిన్ అయిపోవాలనో కోరిక లేదట. తాను చాలా లావుగా ఉంటానని, తెర మీద అందంగా కనిపించడం కోసం కొద్ది రోజులుగా డైటింగ్ చేస్తున్నానని తెలిపింది.





నటనకు ప్రాధాన్యం ఉన్న ఏ పాత్ర అయినా చేస్తానని చెబుతున్న సాన్వీ కెమెరా ముందే కాకుండా వెనుక సైతం పనిచేయాలని తాపత్రయపడుతోంది. అందులో భాగంగా దర్శకత్వ శాఖపైనా దృష్టి పెట్టింది. ఏదేమైనా... నటిగా వచ్చే గుర్తింపు వేరు అనే విషయం ఆమెకు తెలియనిది కాదు... పైగా తండ్రి సుదీప్ స్టార్ డమ్‌ను చాలా దగ్గరగా చూసిన వ్యక్తి. సో... ఫైనల్‌గా సాన్వీ వెండితెర మీదనే అలరిస్తుందని అంతా అనుకుంటున్నారు. ఇప్పటికే సుదీప్ అభిమానులు ఆమెను ప్రేమతో చిత్రసీమలోకి స్వాగతం పలుకుతున్నారు. మరి తండ్రి ఆశీస్సులతో సాన్వీ ఎప్పుడు తెరంగేట్రమ్ చేస్తుందో చూడాలి.



## 'గుండెజారి గల్లంతయ్యిందే'.. ఇప్పుడు ఎందుకిలా..

**తెలంగాణ ముచ్చట్లు, సినిమా న్యూస్ :**
పుష్కరకాలం క్రితం జరిగిపోయిన విషయం గురించి బాడ్మింటన్ స్టార్ గుత్తా జ్వాలా తాజాగా స్పందించారు. నితిన్ హీరోగా నటించిన చిత్రం 'గుండెజారి గల్లంతయ్యిందే' చిత్రంలో ఆమె ఓ పాటలో కనిపించి సందడి చేశారామె. విజయ్‌కుమార్ కొండా దర్శకత్వం వహించారు. నితిన్‌తో ఉన్న స్నేహం కొద్దీ ఆమె స్పెషల్ సాంగ్ కోసం వర్క్ చేశారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె ఆ పాట చేయడం గురించి వైరల్ కామెంట్స్ చేశారు. ఆమె మాట్లాడుతూ "నితిన్ నాకు మంచి స్నేహితుడు. ఓ సారి మేమంతా పార్టీలో ఉన్నప్పుడు తన సినిమాలో స్పెషల్ సాంగ్ ఉందని, అందులో డ్యాన్స్ చేయమని అడిగాడు. ఆలోచించి ఓకే చెప్పా. దానిని నేను సీరియస్‌గా తీసుకోలేదు. మూడు నెలల తర్వాత తను మళ్లీ నన్ను కలిశాడు. పాట ఫైనల్ చేశామని చెప్పాడు. నేను చేయలేనని చెప్పా. దానికి తను ఒప్పుకోలేదు. పట్టుబట్టాడు. తన కోసమే తప్పక అంగీకరించా. ఆ పాట వల్ల జరిగిన మంచి ఏదైనా ఉందంటే.. అప్పటి వరకూ నితిన్ నటించిన చాలా సినిమాలు సరిగ్గా ఆడలేదు. నేను భాగమైన 'గుండెజారి గల్లంతయ్యిందే' సూపర్ సక్సెస్ అయింది. నేషనల్ మీడియాలో కూడా ఆర్టికల్స్ వచ్చాయి. 'నీ వల్లే నా సినిమాకు నేషనల్ మీడియాలోనూ ప్రమోషన్స్ జరుగుతోంది' అని నితిన్ అనేవాడు. నాలుగురోజుల పాటు షూట్ చేశాం. ఇప్పుడు దాని గురించి మాట్లాడాలంటే కాస్త ఇబ్బందిగా ఉంటుంది" అని నవ్వుతూ చెప్పారామె. ఇంకా ఆమె చెబుతూ "నితిన్ సినిమాలో యాక్ట్ చేయడాని కంటే ముందు నాకు ఎన్నో సినిమాల్లో అవకాశాలు వచ్చాయి. మన సినిమాల్లో యాక్ట్ చేయాలంటే అమ్మాయి తెల్లగా ఉంటే చాలు. బ్యాడ్మింటన్‌లో రాణిస్తోన్న సమయంలో నాకు సినిమా అవకాశాలు, నో చెప్పడం కూడా జరిగింది. సినిమా అనేది నేను ఎప్పుడూ ఊహించలేదు. ఇండస్ట్రీలో నాకెంతో మంది స్నేహితులు ఉన్నారు. ఇండస్ట్రీలో ఉంటే ఎలా ఉండాలో వారిని చూస్తే అర్థమైంది. నేను వారిలా ఉండలేను. సినిమాల్లో ఉండాలంటే ఎంతో మారాలి. సిగ్గు అనేది ఉండకూడదు. ఎన్నో విషయాల్లో సర్దుకుపోతూ ఉండాలి. ఇప్పుడు నా భర్త నా సినిమాల్లోనే ఉన్నారు. 24 గంటలు వాళ్లకు ఏదో ఒక పని ఉంటుంది. డబ్బుల విషయంలో టెన్షన్స్ ఉంటాయి. కానీ మాకు అలా కాదు.. 10 గంటలు గేమ్ ప్రాక్టీస్ చేస్తే తర్వాత విశ్రాంతి తీసుకోవచ్చు" అని అన్నారు.

## పాయెటిక్ లవ్ స్టోరీగా 'కాలమేగా కరిగింది'

**తెలంగాణ ముచ్చట్లు, సినిమా న్యూస్ :**
వినయ్ కుమార్ శ్రావణి మజ్జరి అరవింద్ ముదిగొండ, నోమిన తార ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా 'కాలమేగా కరిగింది' ఈ సినిమాను మరే శివశంకర్ నిర్మిస్తున్నారు. శింగర మోహన్ దర్శకత్వం వహిస్తున్నారు. పాయెటిక్ లవ్ స్టోరీగా తెరకెక్కిన 'కాలమేగా కరిగింది' ప్రపంచ కవితా దినోత్సవం సందర్భంగా ఈ నెల 21న రిలీజ్ కు రెడీ అవుతోంది. శనివారం ఈ సినిమా ట్రైలర్ ను రిలీజ్ చేశారు. 'కాలమేగా కరిగింది' ట్రైలర్‌ను గమనిస్తే... ఇదో ఫీల్ గుడ్ లవ్ స్టోరీ అని తెలుస్తోంది. గత జ్ఞాపకాలను వెతుక్కుంటూ ఓ యువకుడు తన పాఠశాల బాట పట్టడమే ఈ చిత్రంలోని ప్రధానాంశం. ఫణి, బిందు విద్యార్థులుగా ఉన్నప్పటి నుంచి ప్రేమికులు. అమాయకత్వం నిండిన స్వచ్ఛమైన ప్రేమ వారికి ఎంతో సంతోషాన్నిస్తుంది. తమ ప్రేమే లోకంగా జీవిస్తుంటారు ఇద్దరు. కలహాలే లేని ఈ ప్రేమ కథను కాలం విడదీస్తే ఆ జ్ఞాపకాలు వెతుక్కుంటూ కథానాయకుడు ఫణి ప్రయాణం సాగిస్తాడు. బిందుతో కలిసి చదువుకున్న స్కూల్, తామిద్దరు మాట్లాడుకున్న ప్లేస్ లు... అన్నింటిలో ప్రేమను గుర్తుల్ని పోగేసుకుంటాడు. ఈ ప్రేమికులు తిరిగి ఎలా కలిశారు అనేది ట్రైలర్ లో ఆసక్తిని కలిగించింది. ఈ ప్లెజంట్ లవ్ స్టోరీని పొయెటిక్‌గా అందంగా రూపొందించారు దర్శకుడు శింగర మోహన్. గుడప్పన్ బ్యూటిఫుల్ మ్యూజిక్ ట్రైలర్ లో ఆకట్టుకుంది.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala, Dharmasag Hanmakonda, 506151.Editor:BOLLEPAKA RAJESH. RNI:TELTEL/2013/ 88710. Contact: 9493669669. Email: telanganamuchatlu.in@gmail.com.Website : www.telanganamuchatlu.in